TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY




మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 78 | ఆదివారం, ఏప్రిల్ 12, 2026, | పేజీలు - 08 | వెల : 4/-

## బెంగాల్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే శాంతి భద్రతలు

### : ప్రధాని నరేంద్ర మోదీ



**న్యూఢిల్లీ:** పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాం దోళనలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదరణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడు తున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

పూర్బ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారులందరినీ తరిమేస్తాం. అలాంటి వారికి మద్దతునిచ్చి, వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలపై, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం. అవినీతి, శాంతిభద్రతలపై శ్వేతపత్రాన్ని విడుదల చేస్తాం. ప్రతి టీఎంసీ గూండా, సిండికేట్, అవినీతిపరుడైన

ఎమ్మెల్యే లేదా మంత్రిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.

## ఆ పనుల్లో నేనెక్కడా అవినీతి చేయలేదు

### : సీతక్క



**ములుగు, ఏప్రిల్ 11 :** మేడారం సమ్మక్క–సారక్క అమ్మవార్ల గద్దెల పున: నిర్మాణ పనుల్లో ఎక్కడ అవినీతి జరగలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గద్దెల పున: నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని అంటున్నారని.. ఆధారాలు ఉంటే చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అవసరమైతే సీబీఐ విచారణ జరపాలని సూచించారు. ఈరోజు(శనివారం) ములుగులో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. మహేశ్ గౌడ్‌కు గట్టమ్మ దేవాలయం వద్ద మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గట్టమ్మ దేవాలయంలో మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గట్టమ్మ దేవాలయం నుంచి భారీ బైక్ ర్యాలీగా ములుగు పట్టణ కేంద్రానికి నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. నాపై తప్పుడు ప్రచారం చేశారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు.

## హైదరాబాద్ లో కొత్త తరహా మోసాలు..

## సజ్జనార్ కీలక వార్నింగ్..



**హైదరాబాద్ :** ప్రస్తుత డిజిటల్ యుగంలో టెక్నాలజీ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో అంతే వేగంగా సైబర్ నేరాలు కూడా పెరిగి పోతున్నాయి. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, ఆన్ లైన్ బ్యాంకింగ్ వాడకం పెరిగింది. దాంతో కొందరు మోసగాళ్లు కొత్త తరహా పద్ధతులతో టార్గెట్ చేస్తున్నారు. ఇప్పుడు తాజాగా హైదరాబాద్ నగరంలో వాటర్ బోర్డు బిల్లుల పేరుతో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు తెరలేపారు. ఈ మేరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ నగరవాసులకు కీలక సూచనలు చేశారు. హైదరాబాద్ నగరంలో వాటర్ బోర్డు బిల్లుల పేరుతో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు తెరలేపారు. "మీ నీటి బిల్లు బకాయి ఉంది. వెంటనే డబ్బులు చెల్లించకపోతే వాటర్ కనెక్షన్ కట్ చేస్తాం" అంటూ వాటర్ బోర్డు అధికారుల పేరుతో ఫోన్ చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. చేయాలని నమ్మిస్తున్నారు. ఒక్కసారి ఆ ఏపీకే ఫైల్ ను మీ ఫోన్ లో డౌన్ లోడ్ చేస్తే, మీ మొబైల్ నియంత్రణ మొత్తం కేటుగాళ్ల చేతుల్లోకి వెళ్తుంది. మీ కాల్స్ ను డైవర్ట్ చేయడమే కాకుండా, మీ స్క్రీన్‌ను నిరంతరం గమనిస్తూ బ్యాంక్ లావాదేవీలకు వచ్చే ఓటీపీలను తస్కరించి క్షణాల్లో ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. నగరవాసులు ఇలాంటి బెదిరింపులకు ఆందోళన చెందవద్దు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే ఎటువంటి ఏపీకే ఫైళ్లను పొరపాటున కూడా ఇన్ స్టాల్ చేయకండి. కేవలం అధికారిక వెబ్ సైట్ లేదా అధికారిక మొబైల్ యాప్ ల ద్వారానే మీ నీటి బిల్లులు చెల్లించండి. ఎవరైనా అనుమానాస్పదంగా ఫోన్ చేస్తే చేయండి.

## పార్లమెంటు ప్రాంగణంలో రాహుల్‌తో ముచ్చటించిన మోదీ



**న్యూఢిల్లీ:** మహాత్మా జ్యోతిబా ఫులే 200వ జయంతి సందర్భంగా పార్లమెంటు ప్రాంగణంలో శనివారంనాడు ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రేరణా స్థల్ వద్ద నివాళులర్పించేందుకు వచ్చిన ప్రధానమంత్రి మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కొద్దిసేపు సంభాషించుకున్నారు. తొలుత ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రధాని అక్కడే ఉన్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో బీజేపీ నేత జేపీనడ్డా, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులను పలకరిస్తూ ముందుకు వెళ్లారు. మళ్లీ వెనక్కి వచ్చి రాహుల్‌గాంధీతో ప్రత్యేకంగా మాట్లాడారు. పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాన పార్టీల నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటున్న తరుణంలో ప్రధాని, ప్రతిపక్ష నేత పరస్పరం సంభాషించుకోవడం అందర్నీ ఆకట్టుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది.

ఇటీవల కాలంలో పలు పబ్లిక్ స్పీచ్‌లు, రాజకీయ ర్యాలీల్లో మోదీ, రాహుల్ మధ్య విమర్శలు చోటుచేసుకున్నాయి. మోదీ రాజీపడే నేత అని, మన విదేశాంగ విధానం మోదీ పర్సనల్ పాలసీగా మారిందని, ఆయన ఏమి చేయాలో ఏమి చేయకూడదో ట్రంప్ నిర్దేశిస్తుంటారని రాహుల్ విమర్శలు గుప్పించారు. రాహుల్ విమర్శలను

మోదీ తిప్పికొట్టుతూ, ఆయనొక స్వయం ప్రకటిత రాజకుమారుడని చురకలు వేశారు.

### నా అభ్యర్థిత్వానికి ఎసరు పెట్టాలనుకున్నారు..

## బీజేపీపై మమత తీవ్రారోపణ



**కోల్‌కతా:** ఎన్నికల కమిషన్‌తో బీజేపీ కుమ్మక్కై భవనాపూర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసేందుకు ప్రయత్నించినట్టు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చెప్పారు. పశ్చిమ మేదినిపూర్ జిల్లాలోని కేషియారిలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, తనపై తప్పుడు కేసులు బనాయించడం ద్వారా భవనాపూర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసేందుకు బీజేపీ ప్రయత్నించిందని అన్నారు. అయితే ఆ పార్టీ గేమ్ ప్లాన్‌ను టీఎంసీ కార్యకర్తలు, ప్రజలు భగ్నం చేశారని తెలిపారు. భవనాపూర్‌లో మమతా బెనర్జీపై బీజేపీ అభ్యర్థిగా సువేందు అధికారి పోటీలో ఉన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమయంలో 90 లక్షల మంది పేర్లను బీజేపీ బలవంతంగా తొలగించిందని మమతా బెనర్జీ ఈ సందర్భంగా ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు గెలవలేక తప్పుడు మార్గాల ద్వారా ఓట్లను రాబట్టుకునేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఆ కారణంగానే లక్షలాది ఓటర్లను వాళ్లు తొలగించారని, ఫలితాలు తమకు అనుకూలంగా ఉండేలా ఈవీఎంల ట్యాంపరింగ్ చేసే ఆలోచనలో కూడా ఉన్నారని అన్నారు.

## 200కు పైగా సీట్లు గెలుచుకుంటాం.. సీఎం స్టాలిన్




**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే సారథ్యంలోని సెక్యులర్ ప్రోగ్రసివ్ అలయెన్స్ 200కు పైగా సీట్లు గెలుచుకుంటుందని ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తెలిపారు. అన్నాడీఎంకే ఎలాంటి సిద్ధాంతాలు లేకుండా ఢిల్లీలోని బీజేపీకి మరబొమ్మలా మారిందని అన్నారు. తమ ఐదేళ్ల ద్రవిడియన్ తరహా పాలనలో లెక్కలేనన్ని సంక్షేమ పథకాలు అమలు చేశామని, కలైంజ్ఞర్ మహిళా సాధికారతా పథకం కింద నెలకు రూ.1000 ఆర్థిక సాయం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పాఠశాల పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్, రెండు లక్షల మంది రైతులకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని చెప్పారు.'ప్రజలకు మా పార్టీ పట్ల అపారమైన ప్రేమ, నమ్మకం ఉన్నాయి. సెక్యులర్ ప్రోగ్రసివ్ అలయెన్స్ 200కు పైగా సీట్లలో గెలిచి ద్రవిడియన్ మోడల్ 2.0 ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది' అని స్టాలిన్ తెలిపారు. కాంగ్రెస్‌తో సీట్ల పంపకాల వ్యవహారంలో ఈసారి సంక్లిష్టంగా మారడంపై అడిగినప్పుడు, సీట్ల కేటాయింపు విషయంలో అలాంటివి మామూలేనని, అయితే చర్చలు సుహృద్భావ వాతావరణంలో ముగిసాయని చెప్పారు. కూటమిలోని నేతలు, కార్యకర్తలు సమష్టిగా అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నారని చెప్పారు. 2019 నుంచి తమ కూటమి మరింత బలపడిందని, మరిన్ని పార్టీలు వచ్చి చేరాయని చెప్పారు. తమిళనాడులోనే కాకుండా పుదుచ్చేరిలోనూ తమ కూటమి గెలుపు సాధిస్తుందని చెప్పారు. ఏప్రిల్ 9న పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది.పవర్ సెంటర్ వ్యాఖ్యలపై..ముఖ్యమంత్రి కుటుంబం పవర్ సెంటర్‌లా వ్యవహరిస్తోందంటూ అన్నాడీఎంకే చీఫ్ ఎడప్పాడి పళనిస్వామి ఆరోపణలను స్టాలిన్ కొట్టివేశారు. పళనిస్వామి కట్టుకథలపై తాను స్పందించాల్సిన పనిలేదని అన్నారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలపై పళనిస్వామి చేస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ, పొల్లాచ్చి లైంగిక దాడుల ఘటన పళనిస్వామి సారథ్యంలోని అన్నాడీఎంకే అవకతవకల పాలనకు ఒక నిదర్శనమని, అప్పటి మహిళా ఐపీఎస్‌పై కూడా లైంగిక వేధింపులు జరిగాయని చెప్పారు. మహిళల భద్రతపై కానీ, శాంతిభద్రతలపై కానీ పళనిస్వామికి మాట్లాడే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. తమిళనాడును గుట్కా గిడ్డంగిగా ఆయన మార్చారని, తాము అధికారంలోకి వచ్చాక కఠిన చర్యలు తీసుకుని గుట్కా సహా మాదకద్రవ్యాలను తుడిచిపెట్టామని, కఠిన చర్యలు తీసుకున్నామని చెప్పారు.ఉద్యోగాలు చేసే మహిళల భద్రతకు హాస్టళ్లు ఏర్పాటు చేశామని, మహిళలపై

నేరాలకు కఠిన చర్యలు అమ లయ్యేలా సంబంధిత చట్టాలలో మార్పులు చేశామని స్టాలిన్ చెప్పారు.

## ఇరాన్ తో చర్చల వేళ..

### రష్యాకు బిగ్ షాక్ ఇచ్చిన ట్రంప్..



**అమెరికా :** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితి కాస్త తగ్గుముఖం పట్టింది. ఇరాన్– అమెరికా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన నేపథ్యంలో పశ్చిమాసియాలో యుద్ధానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఈ మేరకు పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా ఇరాన్– అమెరికా మధ్య శాంతి చర్చలు జరుగు తున్నాయి. ఇప్పటికే అటు ఇరాన్, ఇటు అమెరికా బృందాలు ఇస్లామాబాద్ కు చేరుకున్నాయి. ఇక మొదటగా ఇరాన్, అమెరికా ప్రతినిధులతో పాకిస్థాన్ ప్రతినిధులు విడివిడిగా చర్చలు నిర్వహిస్తున్నారు. ఆ తర్వాత మూడు దేశాల మధ్య త్రైపాక్షిక చర్చలు ప్రారంభం అవుతాయి. ఇక ఇరాన్ తో చర్చల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా వద్ద అత్యధికంగా చమురు ఉందని ట్రంప్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధికంగా చమురు నిల్వలు కలిగిన రష్యా, సౌదీ అరేబియా దేశాల కంటే తమవద్దే నాణ్యమైన చమురు ఉందని తెలిపారు. ఈ మేరకు అమెరికా దిశగా ఖాళీ చమురు ట్యాంకర్లు వస్తున్నాయని చమురును ఎగుమతి చేసేందుకు అమెరికా సిద్ధంగా ఉందని అన్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రపంచ దేశాలకు ట్రంప్ పిలుపు నిచ్చారు.మరోవైపు ఇరాన్ కు మరోసారి ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు.

## ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్ ఇకపై ఏటా ఇలా..!



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ పనిచేస్తున్న ఉద్యోగులకు యాజమాన్యం ఇవాళ గుడ్ న్యూస్ చెప్పింది. ప్రజా రవాణా శాఖలో పనిచేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు ఈ మధ్య వరుసగా అనారోగ్యాల బారిన పడుతున్నారు. పలువురు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు. వీరికి సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించకపోవడం వల్ల వైద్యం అందక చనిపోతున్నారు. దీంతో ప్రభుత్వం వీరి విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది.గత 11 నెలల్లో ఏపీఎస్ ఆర్టీసీలో మొత్తం 272 మంది ఉద్యోగులు మృతిచెందినట్లు తెలుస్తోంది. ఇందులో 100 మంది గుండె జబ్బులతో చనిపోగా.. మరో 62 మంది ఇతర తీవ్రమైన వ్యాధులతో చనిపోయారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులకు రెగ్యులర్ గా వైద్య పరీక్షలు చేయించాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఇందులో 45 ఏళ్లు దాటిన డ్రైవర్లు, కండక్టర్లకు ఏటా రెండుసార్లు ఇలా వైద్య పరీక్షలు చేయిస్తారు. ఇతర ఉద్యోగులకు ఏటా ఒకసారి ఇలా పరీక్షలు చేయిస్తారు.

మే 1 నుండి ఇలా ఉద్యోగులకు వైద్య పరీక్షలు చేయించే విధానం అమలు చేయాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఉద్యోగులకు వ్యాధులను ముందుగా గుర్తించడం, సరైన చికిత్స అందించడం, ఉద్యోగుల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది. ఇలా రెగ్యులర్ గా ఉద్యోగులకు వైద్య పరీక్షలు చేయించడం ద్వారా వారు ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్నట్లు గుర్తిస్తే

వెంటనే చికిత్స అందించడానికి వీలు కలుగుతుంది. తద్వారా సంస్థ నిర్వహణలోనూ వారు

చురుగ్గా పాలుపంచుకునేందుకు

అవకాశం లభిస్తుందని భావిస్తున్నారు.

# వ్యసన బాధితులకు సమగ్ర చికిత్స, పునరావాస సేవలు అందుబాటులో- జిల్లా కలెక్టర్ అంకిత్.







**నమస్తే భారత్: కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**

కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అడిక్షన్ కౌన్సిలింగ్ సెంటర్‌ను శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. వ్యసన బాధితులకు సమగ్ర చికిత్స, పునరావాస సేవలు అందించేందుకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.అనంతరం అదే ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ కేంద్రాన్ని కూడా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా మత్తు వ్యసనానికి గురైన వారికి ప్రత్యేక వైద్య చికిత్సలు, నిపుణుల పర్యవేక్షణలో పునరావాస సేవలు, నిరంతర కౌన్సిలింగ్ అందించబడతాయని వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మద్యానికి బానిసై చికిత్స కోసం వచ్చిన రోగితో మాట్లాడి, రోజువారీ ఆదాయం, మద్యంపై ఖర్చు వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ వ్యక్తి తాను మద్యం మానేందుకు పలు మార్లు ప్రయత్నించినప్పటికీ, వణుకుడు, ఫిట్స్ వంటి సమస్యలు రావడంతో చికిత్స కోసం ఈ కేంద్రానికి వచ్చానని తెలిపాడు. ఈ తరహా కేసులకు అందిస్తున్న వైద్య సేవలు, కౌన్సిలింగ్ విధానాలు, చికిత్స ప్రక్రియ గురించి కలెక్టర్ అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులు పూర్తిగా కోలుకునేలా సమగ్ర చికిత్సతో పాటు నిరంతర కౌన్సిలింగ్ అందించాలని వైద్యులకు సూచించారు. ఇదే సందర్భంగా "డ్రగ్స్ కంట్రోల్ అండ్ రెగ్యులేటరీ స్ట్రెంగ్తెనింగ్ డే" కార్యక్రమం కింద నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి కలెక్టర్ ప్రశంస పత్రాలు, శీల్డులను అందజేశారు. యువతలో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. మత్తు వ్యసన నిర్మూలనలో ప్రభుత్వ శాఖలు, వైద్య విభాగం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులు బాధితులను ప్రోత్సహించి, ఈ కేంద్రం సేవలను వినియోగించుకునేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, ఆసుపత్రి సూపరింటెంట్ రమేష్, డాక్టర్ రాధిక, డాక్టర్ రాదా మోహన్, ఇతర వైద్యులు సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బడుగుల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే.

**జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి సర్పంచ్ బోడ సోమన్న ఉపసర్పంచ్ ఎస్.కె షరీఫ్**




**నమస్తే భారత్ :-మరిపెడ**

బడుగుల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు. శనివారం పూలే 200వ జయంతి సందర్భంగా అబ్బాయి పాలెం గ్రామపంచాయతీ లో స్థానిక సర్పంచ్ బోడ సోమన్న పూలే చిత్రపటానికి పూలదండలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యుగంధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అతి తక్కువ కులంలో జన్మనిచ్చిన ఆయన కుల నిర్మూలన కోసం అట్టడుగు వర్గాల ఆశయాల కోసం నిరంతరం కృషి చేసినట్లు పేర్కొన్నారు. అలాంటి మహనీయుని మర్చిపోకుండా కొలుచుకోవాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎస్.కె షరీఫ్, ప్రముఖ జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త జిన్నా లచ్చన్న, వార్డు సభ్యులు జినక ఉపేందర్, నందిపాటి ఉప్పలమ్మ వెంకన్న, రామోజీ, మాజీ ఎంపీటీసీ జనక వీరయ్య, బోడ రవి, బోడ బాలు, గ్రామ కారోబర్ అలవాల యాదగిరి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యావేత్త జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు

**- సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ,**

**- సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్**



**నమస్తే భారత్ :-మరిపెడ**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో మహనీయ సామాజిక సంస్కర్త, విద్యావేత్త జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ కోసం చేసిన అపార సేవలను స్మరించుకున్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ప్రస్తుత సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ పాల్గొని, పూలే ఆశయాలను అమలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహేష్, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**అరైవ్ లైవ్-2026 లో భాగంగా ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు చేపట్టనున్న కార్యక్రమాలను జయప్రదం చేయాలి.**

**---జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**




రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ ఆ లైవ్ కార్యక్రమం ద్వారా వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించడంతోపాటు,ఇతర శాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణా చర్యలను చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. అరైవ్ ఆలివ్-2026 లో భాగంగా ఈనెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు ఆరు రోజులు పాటు ఇతర శాఖల సమన్వయంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమాలకు జిల్లా ప్రజలు,వాహనదారులు భాగస్వాములు కావాలని కోరారు.స్వీయ తప్పిదాల వలన రోడ్డు ప్రమాదాలలో ప్రతి ఏడాది ఎంతో మంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు.హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలను ప్రతి ఒక్కరూ పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే ఎదుటి వారి ప్రాణాలతో పాటు,మన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు.రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాలపై ఇకపై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమాల వివరాలుడే-1లి 13వ తేదీ సోమవారం రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో కమిటీలను ఏర్పాటు చేసి గ్రామాల్లోని ప్రజలు,యువతకు వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం.డే-2లి 14 వ తేదీ మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డు భద్రతా నియమాలకు సంబంధించి స్థానికులతో కలిసి ప్రతిజ్ఞ మరియు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి ఇతర శాఖల అధికారులతో కలిసి అక్కడ మరమ్మత్తు కార్యక్రమాలను చేపట్టడం. డే-3లి 15వ తేదీ బుధవారం స్కూళ్ళ,కళాశాలలోని విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం. స్కూళ్ళు,కళాశాలల బస్సుల డ్రైవర్లకు అవగాహనా సదస్సులుడే-4లి 16వ తేదీ గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలోని ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ వారి లైసెన్సులు,యూనిఫామ్ మరియు ఇతరత్రా తనిఖీలు నిర్వహించడం. డే-5 17వ తేదీ శుక్రవారం యాక్సిడెంట్ జరిగిన ప్రదేశంలో చేయవలసిన ప్రథమ చికిత్స,స్పందించాల్సిన తీరుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం.డే-6లి 18వ తేదీ శనివారం ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించిన వాహనదారులకు జరిమానాలను విధించడం,ఆపై వారికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల నిర్వహణ.జిల్లా వ్యాప్తంగా ఆరు రోజుల పాటు ఇతర శాఖల సమన్వయంతో యువత,ప్రజలు, వాహనదారులను చైతన్యపరిచే ఇట్టి కార్యక్రమాలకు పోలీస్ వారికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.

# అఖిల భారత కిసాన్ 9వ సభఆవిర్భావ దినోత్సవం

**కేసముద్రం తెలంగాణ రైతు సంఘంమండల అధ్యక్షుడు నీరుటి జలంధర్**



**నమస్తే భారత్:-కేసముద్రం**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో అఖిల భారత కిసాన్ సభ 9వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేసముద్రం తెలంగాణ రైతు సంఘంమండల అధ్యక్షుడు నీరుటి జలంధర్ జండా ఎగరవేయడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రైసంగం జిల్లా సహాయ కార్యదర్శి మార్తినేని పాపారావు మాట్లాడుతూ 9 దశాబ్దాల పోరాటాల కెరటం అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భవించింది, స్వాతంత్ర సమరంలో పాల్గొన్నది, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నాటి నిజం నవాబు దేశముకుల దోపిడికి వ్యతిరేకంగా సాగిన పోరాటం లో భూములు పంచింది కౌలు హక్కులు సాధించింది. దేశంలో హరిత విప్లవం కోసం అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర కలిగిన కిసాన్ సభ స్ఫూర్తితో, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం సీటు ప్లస్ 50% ఎంఎస్పీ కనీస మద్దతు ధర చట్టం, సాధించడానికి, నూతన విద్యుత్ చట్టం, విద్యుత్ ప్రవేటీకరణ వ్యతిరేకిస్తూ, నూతన విత్తన చట్టాన్ని రద్దు చేయాలని.పోరాటాలునిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో సోమరపు ఎల్లయ్య, జరుపుల రవీందర్, నూకల లక్ష్మయ్య, భానోత్ రవీందర్, భూక్య విజయ్, గూగులోత్ బిక్షపతి, సతీష్, రవి, యాకూబ్, భూక్య నరేష్, బద్రు, నూకల కవిత బానోత్ పద్మ గూగులోత్ యమునా, వాంకుడోత్ సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయొద్దు

**- సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**



**నమస్తే భారత్ :-మరిపెడ**

సమాజంలో విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పి ఉన్నత పౌరులుగా తీర్చి దిద్దే ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయకుండా కాపాడాలని సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలక్రిష్ణ అన్నారు.వాస్తవాలు పరిగణలోకి తీసుకొని ఉపాధ్యాయులపై ప్రకటనలు చేయాలే తప్ప వాస్తవాలు పరిగణలోకి తీసుకోకుండా చేస్తే సమాజ నిర్మాణానికి పనిచేసే ఉపాధ్యాయ వర్గం పై మచ్చ అవుతుంది.అని.అన్నారు.ఆదర్శవంతమైన సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం గర్వకారణం: జిల్లా కలెక్టర్ అంకిత్

**సమన్వయంతోనే జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డులు -- వైద్య శాఖకు కలెక్టర్ అభినందనలు**









**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల్లో ఒక భాగంగా జిల్లా వైద్య విధానం పరిషత్ ఆసుపత్రుల సిబ్బందికి ప్రశంస పత్రాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శనివారం పాల్వంచ పెద్దమ్మ గుడి సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై, వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేసి, వారి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గిరిజన ప్రాంతంగా ఉన్న జిల్లాలో నాణ్యమైన వైద్య సేవలను అందించడం ఎంతో సవాలుతో కూడుకున్నదైనా, జిల్లా వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని తెలిపారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాలు ఎక్కువగా ఉన్న ఈ జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడం ద్వారా ప్రజల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడంలో వైద్య శాఖ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. గతంలో మారుమూల గ్రామాలకు సరైన రహదారి, కమ్యూనికేషన్ సదుపాయాలు లేకపోవడం వల్ల వైద్య సేవలను సమర్థవంతంగా అందించడంలో అనేక సమస్యలు ఎదురయ్యాయని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అందుబాటులోకి రావడంతో చర్ల, గుండాల వంటి దూర ప్రాంతాల్లో కూడా అత్యాధునిక వైద్య సేవలను అందించడం సాధ్యమైందని తెలిపారు. టెలీమెడిసిన్, డిజిటల్ కనెక్టివిటీ, మొబైల్ వైద్య సేవల ద్వారా ప్రజలకు సమయానికి చికిత్స అందించడం సాధ్యమవుతోందని చెప్పారు.ఈ విజయానికి ఆశా కార్యకర్తల నుండి ఏఎన్‌ఎంలు, స్టాఫ్ నర్సులు, వైద్యులు, జిల్లా స్థాయి అధికారులు వరకు అందరి సమన్వయం ముఖ్య కారణమని కలెక్టర్ అన్నారు . ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించడం వల్లనే జిల్లాకు రాష్ట్ర స్థాయిలో అత్యున్నత అవార్డులు లభించాయని తెలిపారు. ఇది జిల్లాకు గర్వకారణమని అన్నారు. జిల్లా వైద్య శాఖ ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి, రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయితో పాటు దేశ స్థాయిలో కూడా అగ్రస్థానంలో నిలిచేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడంతో పాటు, ప్రతి పల్లె, ప్రతి గిరిజన ప్రాంతానికి ఆరోగ్య సేవలు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత సంవత్సరంలో సాధించిన విజయాలను కొనసాగిస్తూ, వచ్చే సంవత్సరం కూడా మరిన్ని ప్రతిష్టాత్మక అవార్డులు జిల్లాకు తీసుకురావాలని వైద్య సిబ్బందిని ప్రోత్సహించారు. సేవా భావంతో పనిచేసే వైద్య సిబ్బంది వల్లే ప్రజల నమ్మకం పెరుగుతుందని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ రవిబాబు, తాసిల్దార్ దారా ప్రసాద్, ఆసుపత్రుల సూపర్డెంట్లు, వైద్యులు, నర్సులు, సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ సి కాలనీలో అదనపు 25 కెవి ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన

- జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి,మండల
- మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి
- గ్రామ సర్పంచ్ మల్లికంటి వసుమతి యాకన్న
- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**నమస్తే భారత్ :-మరిపెడ**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అనేపురం గ్రామంలోని ఎస్ సి కాలనీలో అదనపు 25 కెవి ట్రాన్స్ ఫార్మర్ ను శనివారం.జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు పెల్లి రఘువీర్ రెడ్డి , మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు రవి నాయక్, మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్.గ్రామ సర్పంచ్ మల్లికంటి వసుమతి యాకన్న తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏ ఈ రుబీనా,ఉప సర్పంచ్ కొండ వెంకన్న ,వార్డు సభ్యులు కొండ్ర యాకన్న, దామర్ల ప్రవీణ్,లైన్ మెన్ గుగ్గిళ్ళ వెంకన్న,మాజీ సర్పంచ్ దామర్ల వీరన్న గ్రామ నాయకులు పటాన్ మబుల్ఖాన్ పాల్గొన్నారు

# చేతి బోరు పంపులను మరమ్మత్తు చేపట్టిన పనులను పరిశీలించిన

**మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి**



**నమస్తే భారత్ :-మరిపెడ**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ పుర శివారు మాకుల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ జాతర, పారువేట సందర్బంగా వచ్చే భక్తుల నీటి అవసరాల కోసం ఆలయ సమీపంలోని చేతి బోరు పంపులకు చేపట్టిన మరమ్మత్తు పనులను శనివారం పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి 15-04-2026 న జరుగు జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులు సహకరించాలని చైర్ పర్సన్ కోరారు.వారి వెంట.గంధసిరి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# పైలా వాసుదేవరావు ఆశయ సాధనకు కృషి చేయాలి

**నమస్తే భారత్ :-తొర్రూరు**




శ్రీకాకుళం రైతాంగ పోరాట యోధుడు పైలా వాసుదేవరావు ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు తెలిపారు.తొర్రూరు డివిజన్ పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శ్రీకాకుళం సాయుధ గిరిజన రైతాంగ పోరాట యోధుడు పైలా వాసుదేవరావు, కానూరి వెంకటేశ్వరరావు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.శ్రీకాకుళ సాయిధరైతంగా పోరాటంలో గర్జించిన మహాయోధుడు పైలా వాసుదేవరావు అని కొనియాడారు. తుది శ్వాస విడిచేంతవరకు ప్రతిఘటన పోరాటాలను ఎత్తి పెట్టారన్నారు. భూమికోసం, భుక్తి కోసం ఈ దేశ ప్రజల విముక్తి కోసం, దున్నేవాడికి భూమి దక్కాలని ఆయన పోరాడారన్నారు. దోపిడి పీడన లేని సమాజాన్ని నిర్మించేందుకు ఎనలేని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆలకుంట్ల దుర్గమ్మ, యాదలక్ష్మి, దివ్య, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం రక్షణ కోసం దేశవ్యాప్తంగా ఉధృతమవుతున్న ఉద్యమం

**గాంధీ పేరు తొలగింపుపై తీవ్ర ఆందోళనలు**

**నమస్తే భారత్ :-మరిపెడ**





ఉపాధి హామీ పథకాన్ని రక్షించాలనే డిమాండ్తో దేశవ్యాప్తంగా ఉద్యమం రోజురోజుకు ఉధృతమవుతోంది. ముఖ్యంగా మహాత్మా గాంధీ పేరు తొలగించే ప్రయత్నాలపై కార్మికులు, ప్రజా సంఘాలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. గాంధీ పేరు తొలగిస్తే దేశవ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపట్టి ఢిల్లీ గద్దె కదిలిస్తామని నాయకులు హెచ్చరించారు. జాతీయ మరియు రాష్ట్ర స్థాయి నాయకుల పిలుపు మేరకు ఈ ఉద్యమం గ్రామస్థాయి వరకు విస్తరించింది. ఈ నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా , మరిపెడ మండలం లోని అబ్బాయిపాలెం, బాలి ధర్మారం, ఆనేపురం, బురహాన్ పురం, శనివారం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ చైర్మన్ ఉదిత్ రాజ్, తెలంగాణ చైర్మన్ కౌశల్ సమీర్ ఆదేశాల మేరకు కేకేసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తుమ్మ రాజశేఖర్ రెడ్డి ,కేకేసీ మైనార్టీ రాష్ట్ర మైనారిటీ నాయకులు మున్న జానీ, కేకేసీ రాష్ట్ర నాయకులు అబ్దుల్ జిలాని, వారి ఆధ్వర్యంలో మరిపెడ మండల లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు వంటి కొమ్ము యుగేందర్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గుగులోతు రవి నాయక్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలమల్లు,మహబూబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్, మచ్చ వెంకట్రాం నరసయ్య,అబ్బయపాలెం సర్పంచ్ బోడా సోమ్లు, ఉపసర్పంచ్ రాఖ షరీఫ్, బాల్ని ధర్మారం బండ జ్యోతి - మధు, ఉపసర్పంచ్ బండారి వెంకన్న, అనేపురం సర్పంచ్ మాలికంటి వసుమతి, మాజీ సర్పంచ్ వీరన్న, బురాన్పురం సర్పంచ్ గుగ్గిల వెంకటమ్మ వెంకన్న,పోస్టర్ ఆవిష్కరణ అనంతరం నాయకులు ఉపాధి హామీకూలీలతో సమావేశమై వారికి పథకం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కూలీలు, కార్మికుల హక్కులను బలహీనపరిచే విధంగా చర్యలు తీసుకుంటోందని ఆరోపించారు. ముఖ్యంగా కాంట్రాక్టర్లకు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా విధానాలు అమలు చేస్తూ పేద ప్రజల జీవనోపాధిని ప్రమాదంలోకి నెట్టేస్తోందని విమర్శించారు. హాజరు నమోదు విధానంలో మార్పుల కారణంగా కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోజువారీ జీవనంలో ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని కూలీలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. పథకం అమలు లోపాల వల్ల కూలీలకు సమయానికి వేతనాలు అందకపోవడం, పనులలో ఆలస్యం జరగడం వంటి సమస్యలు కూడా ప్రస్తావనకు వచ్చాయి. కూలీల పొట్టకొట్టి కాంట్రాక్టర్లకు లాభాలు ఇవ్వడం దుర్మార్గ పాలనకు నిదర్శనం ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే ప్రతి ప్రయత్నాన్ని ప్రజాశక్తితో తిప్పికొడతాం"గాంధీ పేరు తొలగించడం అంటే దేశ స్వాతంత్ర్య చరిత్రను అవమానించడం"అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే తెలంగాణ వ్యాప్తంగా లక్షలాది మందితో పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టి ఢిల్లీకి తరలివెళ్లి నిరసనలు తెలుపుతామని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో ఈ మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు బానోతు నరేష్ నాయక్, సీనియర్ నాయకులు శ్రీకాంత్ గ్రామస్థులు, వీరయ్య, ఉపేందర్, వెంకన్న, లచ్చయ, కృష్ణ, బాలు, పున్న రెడ్డి, వెంకన్న, వీరన్న, సోమన్న, బానోతు సోమనీ ఉపాధి హామీ కూలీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమానికి మద్దతు తెలిపారు.

# సిపిఐ కి విరివిగా విరాళాలు ఇవ్వండి ప్రజా ఉద్యమాలకు సహకరించండి

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యు లు బుద్దుల జంగయ్య**





**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్11:**భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఇంటింటికి సిపిఐ లో భాగంగా లాల్ పహాడ్ చౌరస్తాలో విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యు లు బుద్దుల జంగయ్య మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటి నుంచి 20 తారీకు వరకు ఇంటింటికి సిపిఐ ప్రజల వద్దకు సిపిఐ ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు ఉద్యమాలకు బాటలు వేయడం కోసం ప్రజల నుంచి విరాళాలు సేకరించి భవిష్యత్తులో సమస్యలపై ప్రజా ఉద్యమాలను నిర్మించడం కోసం విరాళాలు సేకరించడం జరుగుతుందని ఆయన అన్నారు నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దొంద వైఖరితో పరిపాలన సాగిస్తున్నాయని ఇచ్చిన హామీలు నెరవేర్చక ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలు కోసం భవిష్యత్తు పోరాటాల రూపకల్పన చేసి నిత్య ఉద్యమాలు చెయ్యడం కోసం ప్రజల నుంచి నిధులు సేకరణ చెయ్యాలని రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని లాల్పహాడ్ లో చేయడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లేడు చౌదరిగూడ మండల కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఆకాశనాయక్ సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు బాలరాజ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు ఫూలే సేవలు చిరస్మరణీయం

**- శ్రీ విద్యాభ్యాస పాఠశాలలో ఘనంగా జ్యోతిబాఫూలే జయంతి వేడుకలు**

**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం, బ్యూరో (మూర్తి)**



సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు ఫూలే సేవలు చిరస్మరణీయమని సామాజిక కార్యకర్త ఆంగోత్ మంగీలాల్ అన్నారు, శనివారం సాయంత్రం సంతోష్ నగర్ లోని శ్రీ విద్యాభ్యాస పాఠశాలలో జరిగిన జ్యోతిబాఫూలే జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, కార్యక్రమంలో భాగంగా జ్యోతిబాఫూలే సావిత్రిబాయి ఫూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ... జ్యోతిబాఫూలే దంపతులు అట్టడుగు వర్గాల విద్యకు ఆద్యులని, సమాజంలో ఆడపిల్లలు చదువుకోవటం తప్పు అనే భావన ఉన్న ఆరోజుల్లోనే పూణేలో భారత దేశపు మొట్టమొదటి బాలికల పాఠశాలను తన భార్య సావిత్రిబాయి ఫూలే తో కలిసి ప్రారంభించారని కుల వివక్షతకు వ్యతిరేకంగా సత్యశోధకు సమాజం స్థాపించారని, బాల్య వివాహాలు సతీసహగమనం, బానిసత్వం లాంటి దురాచారాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాడారని, అనాథ శరణాలయాలు స్థాపించారని, రైతు బంధువుగా ఆయన సేవలు చిరస్మరణీయం అన్నారు, జ్యోతిరావు ఫూలే మహాత్మా అనే బిరుదు గాంచారని మహాత్మా జ్యోతిరావు ఫూలే కలలుగన్న అందరికీ విద్య, సమానత్వ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అదే వారికి సమర్పించే నిజమైన నివాళి అన్నారు, అనంతరం చిన్నారులకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు బి జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు సుహాసిని దేవి, సుజాత, కుమారి, గోపి తదితరులు పాల్గొన్నారు

# మహాత్మా గాంధీ పేరు తొలగిస్తే దేశ వ్యాప్తంగా ఆందోళనలు.

**-రాష్ట్ర సహాయ కార్యదర్శి తుమ్మల రాజాశేఖర్ రెడ్డి**
**"వి బి జి రాంజీ హఠావో.. ఎంజీఎన్ఆర్ జి ఏ బచావో"**

**నమస్తే భారత్ :-మరిపెడ**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరుకు మహాత్మా గాంధీ పేరు లేకుండా చేయాలని బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందని మహాత్మా గాంధీ పేరు తొలగిస్తే దేశవ్యాప్తంగా పోరాటాలు ఉదృతంగా చేపడుతామని కేకేసి రాష్ట్ర సహాయ కార్యదర్శి టి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం గాలి వారి గూడెం ,లచ్చతండా, బాల్ని ధర్మారం, బాల్యతండా, ఆనేపురం, గిరిపురం, మరి కొన్ని గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేసి ఉపాధి కూలీలకు జరుగుతున్న అన్యాయాన్ని సమాచారాన్ని సేకరించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఆల్ ఇండియా పార్టీ అధ్యక్షులు కార్గే, జాతీయ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా పర్యటిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అందులో భాగంగా మరిపెడ మండలంలోని సుమారు 10 గ్రామాలలో పర్యటించినట్లు ఆయన పేర్కొన్నారు. జాతీయ కార్మిక చట్టాలను సవర్ణల పేరుతో నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. 2005 యూపీఏ ప్రభుత్వంలో వామపక్షాల మద్దతుతో చేపట్టిన ఉపాధి చట్టాన్ని ఈనాటి కేంద్ర ప్రభుత్వం పథకంగా మార్చి కూలీల కడుపు కొట్టే కుట్రలు చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



కేకేసి నేషనల్ చైర్మన్ ఉదిత్ రాజ్ తెలంగాణ చైర్మన్ కౌశల్ సమీర్ ఆదేశాల మేరకు ఈ యాత్ర తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్నా జానీ అబ్దుల్ జిలాని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జరుపుల విజయ్, గ్రామ సర్పంచ్ బోద సోమన్న, ఉపసర్పంచ్ ఎస్ కే షరీఫ్, వార్డు సభ్యులు, నందిపాటి ఉప్పలమ్మ వెంకన్న, జనక ఉపేందర్, బోద రామోజీ, ప్రముఖ జర్నలిస్టు, సామాజిక ఉద్యమ నేత జిన్న లచ్చన్న, మాజీ ఎంపీటీసీ జినక వీరయ్య, వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు నేతలు తదితరులు పాల్గొన్నారు.


# భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుణ్ణి అభినందించిన తెలంగాణ క్రీడామంత్రి వాకిటి శ్రీహరి

**భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ రామిరెడ్డి.**











**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్ .:**

భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ పవర్ లిఫ్టింగ్ నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ అయినటువంటి డివి శంకర్రావు గారిని తెలంగాణ క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారు వారిని సాలువాతో సత్కరించి ఘనంగా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 73 సంవత్సరాల వయసులో గుండెకి బైపాస్ సర్జరీని సైతం లెక్కచేయకుండా జాతీయ స్థాయిలో బంగారు పథకాలు సాధించినటువంటి డివి శంకర్రావు గారిని అభినందించడమే కాకుండా త్వరలో ఇంటర్నేషనల్ పోటీలలో కూడా రాణించి మన రాష్ట్రానికి మన ఇండియాకి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయనకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి,, జిల్లా కోశాధికారి, మహంతి వెంకటకృష్ణాజి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏడవ వార్డులో ఎన్ సి డి హెల్త్ క్యాంపు ప్రారంభించిన అగ్గునూర్ బసవేశ్వర్ మునిసిపల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ కౌన్సిలర్





**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 11:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ ఏడవ వార్డు ఈశ్వర కాలనీలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడు ఆధ్వర్యంలో ఎమ్ .ఎల్ .హెచ్ .పి. వైద్యాధికారి డాక్టర్ సాదిక్ అహ్మద్ ఏడవ వార్డు ప్రజలకు ఫ్రీ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపులో అగునూరు బసవేశ్వర గారు మాట్లాడుతూ మన తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ మెడికల్ క్యాంపును ఏడవ వార్డు ప్రజలందరూ కూడా ఈ క్యాంపు ని సద్వినియోగం చేసుకోవాలని, ఇక్కడ అందరికీ బీపీ పరీక్షలు, షుగర్ పరీక్షలు ఫ్రీగా చేసి, వచ్చిన వారందరికీ కావాల్సిన యొక్క మందులు ఫ్రీగా అందిస్తారని తెలియజేశారు. ఎడ్యుకేటర్ జె శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము నడిపిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రోగ్రాం లో భాగంగా.శనివారం ఏడవవార్డు ఈశ్వర కాలనీలో యొక్క మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఇందులో అందరూ బీపీ పరీక్షలు , షుగర్ పరీక్షలు చేసుకుని మందులు తీసుకోగలరని చెప్పారు. ఈరోజు 73 మందికి మెడికల్ చెకప్ లు చేశామని జై శ్రీనివాసులు తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ హెల్త్ వీక్ లో భాగంగా ఈరోజు డ్రగ్ అబ్యూస్ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలి అని, డ్రగ్ అబ్యూస్ అంటే మత్తు పదార్థాలను వైద్య సలహా లేకుండా, తరచుగా, అధిక మోతాదులో వాడటం, ఇది శరీరానికి, మనసుకు, కుటుంబానికి తీవ్రం నష్టం కలిగిస్తుందని జె.శ్రీనివాసులు చెప్తారు. ఈరోజుల్లో యూత్ పిల్లలు గంజాయికి , అఫీష్కి , హెరాయిన్కి , బ్రౌన్ షుగర్కి , కొకైన్ లకు అలవాటు పడుతున్నారు. డ్రగ్స్ కి అలవాటు పడిన వాళ్ళ లక్షణాలు ప్రవర్తన లో ఆకస్మిక మార్పు, కోపం, అబద్దాలు చెప్పడం, ఒంటరిగా ఉండడం , చదువుపై శ్రద్ధ తగ్గడం, డబ్బులు దొంగతనం చేయడం, మరియు శారీరక లక్షణంలో కళ్ళు ఎర్రబడడం, బరువు తగ్గడం, నిద్ర సరిగా లేకపోవడం, ముక్క నుండీ రక్తం కారడం , స్నేహితులకు దూరంగా ఉండడం, రహస్యంగా ఫోన్లో మాట్లాడడం , జరుగుతుందని హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు చెప్పారు. డ్రగ్స్ వలన మెదడుపై ప్రభావము, జ్ఞాపక శక్తి తగ్గించడం, డిప్రెషన్ లోకి పోవడం , ఆందోళన చెందడం, సైకో గా మారడం, జరుగుతుందని తెలియజేశారు. డ్రగ్స్ ని వాడటం వలన గుండె, లివరు, కిడ్నీలు తీవ్రంగా దెబ్బతింటాయని కూడా చెప్పారు. డ్రగ్స్ వాడిన వారిలో, వ్యాధినిరోధక శక్తి తగ్గి వివిధ రకాల ఒక రోగాలు అన్నీ కూడా అటాక్ అవుతాయని చెప్పారు. నివారణ చర్యలు ..చెడు స్నేహితులకు దూరంగా ఉండటం, ఒత్తిడికి లొంగకుండా ఉండడం ,మంచి అలవాట్లు అనగా క్రీడలు, యోగ , హాబీలతో బిజీగా ఉండడం , దర్సు వాడని వారితో మంచి స్నేహం చేయడం, కుటుంబ సభ్యులతో , తల్లిదండ్రులతో, టీచర్లతో తమ విషయాలు చెప్పి చర్చించుకోవడం అంటివి చేయాలని అని హెల్త్ ఎడ్యుకేటర్ జె . శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ సాదిక్ అహ్మద్, హెల్త్ ఎజుకేటర్ జె శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ అగ్గునూరు బసవేశ్వర్,ఏడవ వార్డు కౌన్సిలర్ ప్రవీణ్, కౌన్సిలర్ పెంటయ్య, మాజీ కౌన్సిలర్ లతా శ్రీశైలం గౌడ్, ఏ.ఎన్.ఎమ్ రామదేవి, ఆశాలో మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# గేటెడ్ కమ్యూనిటీ



రోడ్డుకిరుపక్కలా పంటలతో ఏపుగా పెరిగిన పొలాలు నిండు గర్భిణిలా కళకళలాడుతున్నాయి. ఎండ పెళపెళలాడుతోంది. పొలాలలో మనుషుల సందడి లేదు, చకచకా పైరులోంచి వరినితీసే యంత్రాల చప్పుడు తప్ప. యంత్రం.. కోసిన పనల నుంచి వడ్లు లోపల వేసుకుని, గడ్డిని పొలంలో వదిలేస్తోంది.. స్వార్థంతో పనిచేసే రాజకీయనాయకుడిలా. పోగేసిన ధాన్యం యంత్రంలోంచి ట్రక్ద్వారా గట్టు మీదికి వస్తోంది. గట్టు మీద జత మనుషులు ధాన్యాన్ని కాళ్లతో, చేతులతో ఎడంగా పరుస్తూ తడియారబెడుతున్నారు. బాగా ఎండిన ధాన్యాన్ని గోనెసంచిలోకి ఎత్తి మూటలు కడుతున్నారు."పురుషోత్తం బావా! నిన్ను చూస్తే నాకు తెలియకుండానే అసూయ పుట్టుకొస్తోంది" అంటూ పొలం గట్టుమీద పొడవాటి చేతికర్ర గెడ్డానికి ఆనించుకుని నిలబడ్డ కృష్ణమూర్తి చెప్పాడు.

మధ్యమధ్యలో పనిచేస్తున్న వాళ్లని పశువుల్ని అదిలించినట్లు అదిలిస్తున్నాడు."నా దగ్గర అంత యవ్వారం ఏముంది బావా?" "మేమంతా మిషన్లు పెట్టి వ్యవసాయం చేస్తూంటే, నువ్వు మనుషులతోనే చేస్తావు" "ఒకరోజులో మనుషులు చేసే పని మిషన్ గంటల్లో చేస్తుంది. యంత్రం కిరాయి ఒకరి జేబులోకే వెళ్తుంది. నలుగురు మనుషులు కష్టం చేస్తే వచ్చే కూలీపైసలు నాలుగు కుటుంబాల కడుపు నింపుతాయి. ఎద్దులుగా మారాల్సిన గిత్తలు.. అచ్చోసిన ఆబోతులు అయిపోతున్నట్లు, పొలం పనులు మర్చిపోతే జనం యంత్రాలు అయిపోతారనే భయంగా ఉంది బావా! ఏదైనా మీరు కాలంతో నడుస్తున్నవాళ్లు, నేను వెనుకబడ్డ సత్తెకాలం మనిషిని" పురుషోత్తం మధ్యతరగతి రైతు. చదువుకున్నవాడు. ఊర్లో ఇంకా చదువుకున్న వాళ్లున్నా.. కాగితం చదవాలన్నా, రాయాలన్నా పురుషోత్తమే కావాలి. కారణం.. మనిషి నిదానస్తుడు. నమ్మకస్తుడు. చెప్పింది వింటాడు, చెప్పినట్లు చేస్తాడు. తలలో నాలుకలాంటి వాడు. ఊరు-వాడ సమస్య ఏదైనా పురుషోత్తం పరిష్కారం చెప్పవలసిందే."అవును బావా! ఎమ్మెల్యే గారిని కలిశారుగా, మన ఊరిలో రోడ్లు ఎప్పుడు వేస్తారని చెప్పారు. జనం బాగా ఇబ్బంది పడుతున్నారు" "రోడ్డు పడుతుందనే అంటారు. ఎన్ని ఎలక్షన్లు చూడలేదూ! రోడ్లు పడేదాకా పనులు ఆగుతాయా?".. అప్పుడే అటుగా సైకిలు మీద వెళ్తున్న మరిడయ్య పురుషోత్తాన్ని చూసి ఆగాడు. సైకిలు పక్కగా ఆపుకొని పొలం వైపు వచ్చాడు."పురుసోత్తం బాబూ! నేను, మా ఇంటిది రేతిరంత మీరు సేసిన సాయం తలుసుకుంటూనే ఉన్నాం. అమ్మాయి కడుపులో బిడ్డ అడ్డం తిరిగింది. ఆలస్యమైతే తల్లి, బిడ్డ దక్కేది కాదన్నారు డాట్టరుగారు. మీ దయ.." అంటూ కాళ్ల మీద పడబోయాడు."చూడు మరిడయ్యా! భగవంతుడి దయ. నా దగ్గర కారున్నదీ, గుమ్మం ముందు కవరేసుకుని పెట్టుకుందుకు కాదు. అవసరానికి పనికి రావాలి. ఈరోజు నీకు పయోగపడింది. అంతేకాదు.. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారంటే సంతోషమేగా!" అంటూ మరిడయ్యను వారించాడు."వత్తాను బాబూ! పిల్లకి పత్తెం బువ్వ పట్టుకెలుతున్నా" అంటూ వెళ్లిపోయాడు మరిడయ్య."చూశావా బావా! ఇప్పుడైనా అర్థమైందా? నువ్వంటే ఎందుకు అసూయో? నీలాగా చేద్దామనుకుంటే నా వల్ల కావటంలేదు" అన్నాడు కృష్ణమూర్తి. "అదేంలేదు బావా! అవసరమైతే నువ్వు ఇంతకంటే ఎక్కువ చేస్తావు. చేసావు కూడా! మీ చెల్లాయి, నేను వచ్చేవారం సిటీకి వెళ్తున్నాం. నేను వచ్చేదాకా నువ్వే చూసుకోవాలి. నీకు తెలుసుగా, శివ కోటిన్నర పెట్టి ఇల్లు కొన్నాడు. గృహప్రవేశానికి వెళ్లాం. మొత్తం ఇల్లంతా పూర్తయిన తర్వాత మళ్లీ చూడలేదు. రమ్మని ఒకటే గోల!" "కోటిన్నరే...?" ఆశ్చర్యపోయాడు కృష్ణమూర్తి."రేటు వింటే మనకి చుక్కలు కనిపిస్తున్నాయి. బ్యాంకు అప్పు నెలనెలా వాయిదాలు కట్టినప్పుడు వాడు చుక్కలు చూస్తాడు" "మరీ కోతలు పని.." "అందుకేగా పది మందిని ఎక్కువ పెట్టుకుని మరీ పూర్తి చేస్తున్నాను. నేను వెళ్లేలోపు ధాన్యం నూర్పు పూర్తి చేసి, ఒబ్బిడి చేసేస్తా. షావుకారుతో రేటు మాట్లాడి పెట్టాను. మాల్ కాటాకి ఎత్తడమే! ఆ పని నువ్వు చూసుకోవాలి" "ఓస్! అదేముందిలే. అలవాటైన పనేగా, చిటికెలో చేస్తా. నాకో అనుమానం.."ఆగిపోయిన కృష్ణమూర్తి వైపు చెప్పమన్నట్లు చూశాడు పురుషోత్తం.

"అదే బావా! కోట్లు పోసి కొనే అంత ఆ ఇంట్లో ఏముంటుందా!? అని""గేటెడ్ కమ్యూనిటీట.." "అంటే.." "అందులోనే మంగలి షాపు, మందుల షాపు, సూపర్ మార్కెట్ ఉంటాయి. డాక్టర్ క్లినిక్, పిల్లల ఆటస్థలం, పెళ్లిళ్లు-పేరంటాలు చేసుకోవడానికి మండపం, స్నానాలకు చెరువంత స్విమ్మింగ్ పూల్, వినోదానికి సినిమా హాల్, గ్రంథాలయం, గుడి, బడి ఇలాంటివి ఇంకా ఏవేవో చెప్పాడులే! వెళ్లాలంటే యజమాని అనుమతి లేకుండా సెక్యూరిటీ టీం లోపలకి పంపించరు" "ఇవన్నీ ఒక్కడికే?" అమాయకంగా అడిగాడు కృష్ణమూర్తి.

"అక్కడుండే వేయి కుటుంబాల కోసం. అందులో మావా డిదొకటి. అలా కలిసి జీవించడంలో ఆనందమే వేరు" "మన ఊరికంటే పెద్దదన్నమాట, చెపుతుంటేనే చూడాలనిపిస్తోంది" "దానికేం బావా! వెళ్దాంలే"ఆ మాటకే వెళ్లినంత ఆనందపడిపోయాడు కృష్ణమూర్తి.సూర్యుడు పడమటి దిక్కులోకి వెళ్లిపోవడంతో పనులు ఆపి, కోసిన ధాన్యం మీద నల్లటి టార్పాలిన్లు కప్పి ఇళ్లకు వెళ్లిపోయారు.

పది ఫ్లాట్స్ ఉండే అపార్ట్మెంట్లోంచి పదివందల ఫ్లాట్స్ ఉండే గేటెడ్ కమ్యూనిటీలోకి వెళుతుంటే.. గుడిసెలోంచి రాజమందిరంలోకి వెళ్తున్న ఫీలింగ్. వచ్చిన వాళ్లందరినీ గేటు దగ్గర ఆపి, విచారించి మరీ లోపలికి పంపించే సెక్యూరిటీ. వచ్చేపోయే వాహనాలకు ప్రత్యేకంగా తెరుచుకునే గేట్లు. ఏ కారు ఎక్కడ పార్కింగ్ చేయాలో నెంబర్తోసహా చూపించే బోర్డ్స్. ఒకవైపు నుంచి లోపలికి వెళితే మరోవైపు నుంచి బైటికి రావాలి. ఈ ఏర్పాట్లు పురుషోత్తానికి బాగా నచ్చాయి.ఇంటిలోకి వెళ్లే ముందే తల్లిదండ్రులకి అక్కడున్న సౌకర్యాలు, పరిసరాలన్నీ చూపించాడు శివ. అక్కడ మార్నింగ్ వాక్ కోసం వేసిన మార్గం చూస్తే టన్నులకొద్దీ బద్ధకం ఉన్న వాళ్లకైనా నడవాలనిపిస్తుంది. ఇంట్లోకి అడుగుపెడితే విశాలమైన హాల్. జారిపోయే టైల్స్ ఫ్లోరింగ్, స్లయిడింగ్ డోర్స్, ఇంట్లో వస్తువు ఏదీ కనిపించకుండా లోపలే దాచుకునే ఎత్తయిన కప్బోర్డ్స్. ఇద్దరికీ ఇల్లు బాగా నచ్చేసింది."శివా! ఇల్లు, చుట్టుపక్కల వాతావరణం చాలా బాగుందిరా. ఇంతమంది జనమే మన బలం. ఈ జనంతో కలిస్తే అద్భుతాలు సృష్టించచ్చు. మంచి పని చేశావురా. చాలా ఆనందంగా ఉంది" అని అక్కున చేర్చుకున్నాడు.

తెల్లారకముందే పాల పాకెట్స్, పేపర్.. రెండూ గుమ్మం ముందు వచ్చి వాలాయి. స్విగ్గీ, జొమాటో, బిగ్ బాస్కెట్ లాంటి డెలివరీ వాళ్ల సందడి గట్టిగా ఉంది. బాల్కనీలో కూర్చుని మంద్రంగా గుడి నుంచి వచ్చే పాటలు వింటూ, స్కూల్కి వెళ్లే పిల్లల కోసం వచ్చే బస్సులు, వ్యానులు. మార్నింగ్ వాక్ చేసే పెద్దలు, పరుగులు తీసే యువకులని చూస్తూ నాలుగు రోజులు బాగానే కాలక్షేపం అయింది. కృష్ణమూర్తి ఊరి నుంచి ఫోన్చేసి.. ధాన్యం బస్తాలు కాటాకి వేసేశామని, షావుకారు మొత్తం పైకం ఖాతాలో వేస్తానన్నాడని చెప్పాడు. దాంతో కాస్త ఊపిరి పీల్చుకున్నాడు పురుషోత్తం.క్రమేపి పురుషోత్తానికి అక్కడ జీవనశైలి అర్థమౌతోంది. ఇంతమంది ఉన్నచోట రోజువారీ పనుల్లో ఉరుకులు, పరుగులు తప్ప ఉత్సాహం లేదు. పలకరింపులు లేవు. అందరూ.. 'నన్ను ముట్టుకోకు నామాల కాకి'లా ఉన్నారు.

ఆ రోజు రాత్రి కొడుకుని పిలిచి.. "శివా! ఎదురు గుమ్మంలో ఉండేదెవరు?" అని అడిగాడు. వాళ్లెవరూ పరిచయంలేదని చెప్పాడు శివ."పోనీ పక్క ఫ్లాట్స్ వాళ్లు తెలుసా?""ముస్లింలో, క్రిస్టియన్లో అనుకుంటా" "నేనడిగింది.. కులం, మతం కాదు. ఇక్కడికి వచ్చి చాలా రోజులైంది. చుట్టుపక్కలవాళ్లు తెలియదంటే ఆశ్చర్యంగా ఉందిరా""నాన్నా! ఒకరి అవసరం మరొకరికి ఉండదు. దానికంటే ముందు అసలు సమయమే ఉండదు. వీకెండ్స్ వాళ్ల ఔటింగ్లో వాళుంటారు. మా ప్రోగ్రాం మాది" చాలా తేలికగా చెప్పాడు కొడుకు.పురుషోత్తానికి మతిపోయింది. "మీరంతా కలిసి వినాయకచవితిలాంటి పండుగలు చేసుకోరా?" "చేసుకుంటాం. దాని కోసం కమిటీ ఉంది. వాళ్లు చేస్తారు. చందాలు అడిగితే ఇవ్వాలనుంటే ఇస్తారు. లేకపోతే లేదు. సింపుల్" చిన్న విషయంలా చెప్పాడు.పురుషోత్తానికి అక్కడ బంధాలు, సంబంధాల మీద పూర్తి అవగాహన వచ్చింది. వేల కుటుంబాల మధ్య జీవితం వెన్నెలగా ఉంటుందని భావించిన లఅంతమంది మధ్య ఉండి అనుభవించే ఒంటరితనం గురించి మిత్రుడు కృష్ణమూర్తికి ఫోన్లో చెప్పాడు.పెట్టేలా చేసాయి. కమ్యూనిటీలో సంచలనవార్తగా పాకిపోవడంతో పొద్దునే వాకింగ్ చేసేవాళ్లు, యువకులు పురుషోత్తాన్ని హీరోలా చూసారు. ఇక్కడ జరిగింది కృష్ణమూర్తికి చెపితే.. 'ఎక్కడికి వెళ్లినా మా బావ హీరోనే' అని సరదాగా వేళాకోళం చేశాడు.దిగమింగుకుని ఆయన భార్య వెంబడిస్తోంది. చెదిరిపోయిన మనసుతో అనుసరించాడు పురుషోత్తం. ఫ్రీజ్ బాక్స్లో శవాన్ని పడుకోబెట్టి ఆసుపత్రి స్టాఫ్ వెళ్లిపోయారు. ఆమె ఒంటరి అయ్యింది.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY

# మందులూ మంత్రాల



అమ్మ పుట్టిన పదిహేడు రోజులకే అమ్మమ్మ చనిపోవడంతో.. తాత, మేనమామ వద్ద బమ్మెరలో పెరిగింది. అమ్మ మేనమామకు ఒక కూతురు, ఏడుగురు కొడుకులు ఉన్నా.. అమ్మను కూడా ఎంతో ప్రేమగా పెంచారట. అందుకని వాళ్లను తోడబుట్టిన వాళ్లలానే అమ్మ చూసేది.

వాళ్లందరిలో పెద్దాయన హైదరాబాదులో కొన్నిరోజులు, బమ్మెరలో కొన్నిరోజులు ఉండేవాడు. చివరి ఇద్దరూ హైదరాబాదులోనే ఉండేవారు. అయితే, నాకు ఏడేళ్ల వయసులో అనుకుంటా.. మిగిలిన వాళ్లలో మూడు కుటుంబాల వాళ్లు మా ఊరికి తరలి వచ్చారు. వాళ్లకు ఏవో బెదిరింపు లేఖలు వచ్చాయనీ, అందులో ఊర్లో కొందరి ప్రమేయం ఉందనీ, మొదట్లో తేలిగ్గా తీసుకున్నా.. 'కొడతాం, చంపుతాం' అన్న వార్తలు వచ్చేసరికి, అన్నదమ్ములంతా ఊరు వదిలి తలో దారిపట్టారనీ పెద్దవాళ్లు అనుకున్నారు. ఆ తరువాత కొన్నాళ్లకే ఆ లేఖలు వీళ్లకు కాదనీ, తప్పుగా వీళ్లను టార్గెట్ చేశారనీ తెలిసిందట. ఏదేమైనా వాళ్లు ఊరు వదిలిపోవడానికి ఆ లేఖలు కారణమయ్యాయట.

అమ్మకు మేనమామ పిల్లలంటే సొంత అన్నదమ్ముల్లాగానే కనుక.. వాళ్లను బాగా అభిమానించేది. నాన్న ఆదరణ, సహకారం వల్ల వాళ్లలో ఒకాయన మా ఊర్లో ఇల్లు కట్టుకుంటే, మిగతా ఇద్దరూ ఇళ్లు కొనుక్కున్నారు. వాళ్ల పిల్లలతో మా అనుబంధం అలానే కొనసాగింది. సొంత ఊరిలో అంత పెద్ద గడీని, మందీ మార్బలాన్నీ వదిలి.. ఇక్కడ చిన్న ఇళ్లల్లో ఉన్నారని అమ్మ బాగా బాధపడేది. వీలైనంత వరకు వాళ్లకు ఏదో రకంగా సహాయపడాలనే చూస్తుండేది.

అందులో వాసు చిన్నాయన భలే అందంగా ఉండేవాడు. తెల్లటి పైజమా, కలర్ లాల్చీ, కూలింగ్ గ్లాసెస్, జుట్టుకు బిల్ క్రీమ్‌తో ఎప్పుడూ తళతళలాడుతూ కనిపించేవాడు. అందరితో కలుపుగోలుగా నవ్వుతూ ఉండేవాడు. అమ్మ ఆయన్ని.. 'వాసూ, వాసయ్యా' అని పిలిచేది. ఆయనో చిన్నసైజు డాక్టరు. ఎవరైనా కాస్త మలబద్ధకంతో ఉన్నారంటే.. "ఏమున్నది! ఓ 'డెల్కోలాక్స్' ఏస్కుంటే అయిపాయే" అనేవాడు. ఎవరికైనా విరేచనాలు అవుతుంటే, ఇంట్లో పెద్దవాళ్లు మెంతులు, పెరుగు తినమంటుంటే.. "ఏహె గవన్ని గాదు! ఒక్క 'అండియాల్' ఏస్కుంటే దెబ్బకు సీల్ పడ్తది" అనేవాడు. జలుబు చేసి బాధపడుతుంటే.. "మూడ్రోజులు కోల్డరిన్ ఎయ్యుండి. అదే పోతది" అని సలహా ఇచ్చేవాడు. అజీర్ణంగా ఉంటే.. 'డైజిన్', తలనొప్పి అంటే 'యాస్పిరిన్', కడుపు నొప్పి లేస్తే 'జెలూసిల్'.. ఇట్లా రానురానూ అందరికీ వైద్య సలహాలిచ్చి మందుల్ని సూచించేవాడు. మందుల పేర్లు, వాటి ఉపయోగాలే కాదు.. గ్లాక్సో, రాన్‌బాక్సీ, సిప్లా వంటి ఏ కంపెనీ ఏ ట్యాబ్లెట్‌ను తయారు చేస్తుందో కూడా చెబుతుండేవాడు. మొత్తానికి ఆయన నోట్లోంచి ఎప్పుడు చూసినా ఏవో మందుల పేర్లు వస్తూనే ఉండేవి.

చాలా విచిత్రమైన సంగతి ఏమిటంటే.. ఆయన మంత్ర వైద్యుడు కూడా. నాకు అబ్బురమనిపించిన విషయం అది. ఓరోజు మేము పొద్దున్నే బడికి వెళ్తూ వాళ్లింటి ముందు రాగక్క కోసం ఆగాము. అప్పుడే అక్కడికి మంచం మీద ఓ యువకుణ్ని పడుకోబెట్టి నలుగురు మోస్తూ హడావుడిగా పరిగెత్తుతున్నట్టుగా తీసుకొచ్చారు. ఆ గుంపులో ఎవరో.. "జర్ర దొరను పిలువుండయ్యా! బిన్న పిలువుండి, పోరనికి పాము కుట్టింది" అని ఆత్రుత పడుతూ అన్నాడు. ఒక్క నిమిషంలోనే వాసు చిన్నాయన బయటికి వచ్చాడు. ఆ సమయంలో పైన షర్ట్ కూడా వేసుకుని లేడాయన.

"ఎక్కడ కుట్టింది?" అడిగాడు.

"మడికట్ల కాడ గడ్డి కోస్తాంటె గెట్టు మీదికెల్లి జప్పున కాలు అందుకున్నదట పురుగు!" ఎవరో జవాబిచ్చాడు. చిన్నాయన వెంటనే తన ఒంటికి ఉన్న లుంగీ చివరన పర్రున చింపి.. ఆ యువకుడి కాలి పిక్కకు పాము కాటుకు కొద్దిగా పైన గట్టిగా కట్టాడు. ఇంటి ముందే ఉన్న వేపచెట్టు కొస కొమ్మలను వంచి లేత చిగుర్లను తెంపి అతన్ని నమలమన్నాడు. ఇంట్లోకి వెళ్లి మరేదో తెచ్చి నోట్లో పోసాడు. ఇదంతా చేస్తూ చిన్నాయన ఏదో చదువుతూనే ఉన్నాడు. అది చూస్తూ మేము కాసేపు అలానే ఉండిపోయాము. ఇక స్కూలుకు ఆలస్యం అవుతుందని వెళ్లిపోయాం.

అందులో వాసు చిన్నాయన భలే అందంగా ఉండేవాడు. తెల్లటి పైజమా, కలర్ లాల్చీ, కూలింగ్ గ్లాసెస్, జుట్టుకు బిల్ క్రీమ్‌తో ఎప్పుడూ తళతళలాడుతూ కనిపించేవాడు. అందరితో కలుపుగోలుగా నవ్వుతూ ఉండేవాడు. అమ్మ ఆయన్ని.. 'వాసూ, వాసయ్యా' అని పిలిచేది. ఆయనో చిన్నసైజు డాక్టరు. ఎవరైనా కాస్త మలబద్ధకంతో ఉన్నారంటే.. "ఏమున్నది! ఓ 'డెల్కోలాక్స్' ఏస్కుంటే అయిపాయే" అనేవాడు. ఎవరికైనా విరేచనాలు అవుతుంటే, ఇంట్లో పెద్దవాళ్లు మెంతులు, పెరుగు తినమంటుంటే.. "ఏహె గవన్ని గాదు! ఒక్క 'అండియాల్' ఏస్కుంటే దెబ్బకు సీల్ పడ్తది" అనేవాడు. జలుబు చేసి బాధపడుతుంటే.. "మూడ్రోజులు కోల్డరిన్ ఎయ్యుండి. అదే పోతది" అని సలహా ఇచ్చేవాడు. అజీర్ణంగా ఉంటే.. 'డైజిన్', తలనొప్పి అంటే 'యాస్పిరిన్', కడుపు నొప్పి లేస్తే 'జెలూసిల్'.. ఇట్లా రానురానూ అందరికీ వైద్య సలహాలిచ్చి మందుల్ని సూచించేవాడు. మందుల పేర్లు, వాటి ఉపయోగాలే కాదు.. గ్లాక్సో, రాన్‌బాక్సీ, సిప్లా వంటి ఏ కంపెనీ ఏ ట్యాబ్లెట్‌ను తయారు చేస్తుందో కూడా చెబుతుండేవాడు. మొత్తానికి ఆయన నోట్లోంచి ఎప్పుడు చూసినా ఏవో మందుల పేర్లు వస్తూనే ఉండేవి.

"రాగక్కా! చిన్నాయన ఆ పాము కుట్టినాయినకు ఏం చేస్తడు?" అడిగాను. హాస్పిటల్‌కు కాకుండా ఇక్కడికెందుకు వచ్చారో అనుకుంటూ. "నానకు పాము మంత్రం వచ్చు. ఎందర్నో బతికించిండు. ఎక్కడెక్కడి నుంచో ఒస్తరు" అంది రాగక్క. "మరి ఒచ్చే లోపల్నే ఏమన్న అయితెట్ల?" నా అనుమానం. "ఎమో మరి!".. రాగక్క సమాధానం. నా డౌట్ తీరక అమ్మను అడిగాను. "అవును! శానామంది వాసు దగ్గరికి ఒస్తరు. మంత్రం మహిమ ఉంటదో ఏమో! బాగయి పోతున్నరు మరి!" అమ్మ సమాధానం కూడా నాకు సంతృప్తినివ్వలేదు కానీ, ఊరుకున్నాను.

అందులో వాసు చిన్నాయన భలే అందంగా ఉండేవాడు. తెల్లటి పైజమా, కలర్ లాల్చీ, కూలింగ్ గ్లాసెస్, జుట్టుకు బిల్ క్రీమ్‌తో ఎప్పుడూ తళతళలాడుతూ కనిపించేవాడు. అందరితో కలుపుగోలుగా నవ్వుతూ ఉండేవాడు. అమ్మ ఆయన్ని.. 'వాసూ, వాసయ్యా' అని పిలిచేది. ఆయనో చిన్నసైజు డాక్టరు. ఎవరైనా కాస్త మలబద్ధకంతో ఉన్నారంటే.. "ఏమున్నది! ఓ 'డెల్కోలాక్స్' ఏస్కుంటే అయిపాయే" అనేవాడు. ఎవరికైనా విరేచనాలు అవుతుంటే, ఇంట్లో పెద్దవాళ్లు మెంతులు, పెరుగు చేసి బాధపడుతుంటే.. "మూడ్రోజులు కోల్డరిన్ ఎయ్యుండి. అదే పోతది" అని సలహా ఇచ్చేవాడు. అజీర్ణంగ నురానూ అందరికీ వైద్య సలహాలిచ్చి మందుల్ని సూచించేవాడు. మందుల పేర్లు, వాటి ఉపయోగాలే కాదు.. గ్లాక్సో, రాన్‌బాక్సీ, సిప్లా వంటి ఏ కంపెనీ ఏ ట్యాబ్లెట్‌ను తయారు చేస్తుందో కూడా చెబుతుండేవాడు. మొత్తానికి ఆయన నోట్లోంచి ఎప్పుడు చూసినా ఏవో మందుల పేర్లు వస్తూనే ఉండేవి.

చాలా ఏళ్ల తరువాత ఎక్కడో చదివాను. పాములన్నీ విషపూరితమైనవి కావనీ, పాము కుట్టగానే చచ్చిపోరనీ, కొన్నిసార్లు పాము కుట్టిందనే భయంతోనే గుండె ఆగి చచ్చి పోతారనీ. బహుశా మంత్రం సంగతేమో గానీ, వాసు చిన్నాయన వాళ్లకు బతుకుతారనే భరోసా ఇచ్చి, ఆ తరువాత వేపాకు, మరొకటి ఇచ్చి వైద్యం చేసేవాడనుకుంటా. వాళ్ల దగ్గర ఒక్క రూపాయి కూడా తీసుకునేవాడు కాదు చిన్నాయన, పైగా ఆయన ఒంటి మీద ఆ సమయంలో ఉన్న తువ్వాళ్లు, లుంగీలు చినిగిపోయేవి కూడా. తరువాత కొన్నేళ్లకు వాళ్ల కుటుంబం నల్గొండకు షిఫ్ట్ అయ్యాక కూడా.. "పాము మంత్రం ఏసే దొరోళ్లు లేరా?" అని అడిగిపోతూ ఉండేవారు. ఊర్లో చాలామంది ఇప్పటికీ గుర్తుచేస్తారు కూడా.

# ఎంపీ డీకే అరుణమ్మ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఖేల్ సంసద్" మహోత్సవం

**- షాద్ నగర్ పట్టణంలో ఘనంగా ప్రారంభించిన షాద్ నగర్ బిజెపి ఇంచార్జ్ అందె బాబన్న, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ,విష్ణువర్ధన్ రెడ్డి**







**వార్త పత్రిక షాద్ నగర్ ఏప్రిల్ 11:**ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా షాద్‌నగర్ పట్టణంలో క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ బీజేపీ ఇంచార్జ్ అందె బాబన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,పాల్గొని క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా అందె బాబన్న మాట్లాడుతూ, ఎంపీ డీకే అరుణమ్మ ఆధ్వర్యంలో, వంశీ నియోజకవర్గ క్రీడల కోఆర్డినేటర్ గా, రిషికేష్ షాద్ నగర్ పట్టణ కోఆర్డినేటర్ గా ఈ పోటీలు.నిర్వహించబడుతున్నాయని , దేశవ్యాప్తంగా అన్ని పార్లమెంటు నియోజకవర్గాల్లో ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడమే కాకుండా విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా చురుకుగా రాణించేందుకు ఈ ప్రధానమంత్రి ఖేల్ సంసద్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.యువతలో రోజు రోజుకు పెరుగుతున్న మొబైల్ ఫోన్ వినియోగం వారి శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో యువతను క్రీడల వైపు మళ్లించేందుకు గ్రామస్థాయి నుండే క్రీడా పోటీలను నిర్వహిస్తూ వారికి ప్రోత్సాహం అందిస్తున్నామని పేర్కొన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందుతాయని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపడంతో పాటు, మొబైల్ వినియోగాన్ని తగ్గించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు. యువత ఎక్కువ సంఖ్యలో ఈ పోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ క్రీడా పోటీలు మండల స్థాయి నుంచి ప్రారంభమై, నియోజకవర్గ స్థాయి, చివరకు పార్లమెంటు స్థాయి వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి స్థాయిలో విజేతలు తదుపరి దశకు ఎంపికై తమ ప్రతిభను చాటుకునే అవకాశం పొందుతారని. నియోజకవర్గ స్థాయి విజేతలకు 10,000 రన్నర్అప్‌లకు 5000, పార్లమెంట్ స్థాయి విజేతలకు రూ.50,000 నగదు బహుమతి, రన్నర్అప్‌లకు రూ 25,000 నగదు బహుమతి తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ గుప్తా, శ్రీను, మనోహర్ రెడ్డి ,ఎం మురళి ,ఎం రాము, మహేందర్ రెడ్డి, అశోక్ గౌడ్, శ్రీనివాస్ చారి, సుధాకర్ అప్ప, మహేష్, సాయిరాం, రాజ్యలక్ష్మి , స్థానిక నాయకులు, క్రీడాకారులు, యువకులు మరియు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాచలంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు









**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్ .:** స్థానిక భద్రాచల పట్టణంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ ముస్లిం మైనారిటీ సంఘాల ప్రతినిధులు మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ.. భారతదేశంలో సామాజిక విప్లవానికి పూలే ఆద్యుడని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, ముఖ్యంగా మహిళా విద్య కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. కుల వివక్ష లేని సమాజం కోసం పూలే కన్న కలలను నిజం చేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.దేశంలోని అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు లభించడంలో పూలే ఆలోచనలే పునాదులని, నేటి యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ వేడుకల్లో మాదిగ జేఏసీ ముఖ్య నాయకులు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు మరియు ప్రజా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహ సాధన సమన్వయ కమిటీ ఎన్నిక.భద్రాచలం పట్టణంలో నూతన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయుట విషయమై రౌండ్ టేబుల్ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీలు నాయకులు మరియు బిసి ఎస్సీ ఎస్టీ నాయకులు పాల్గొన్నారు.నూతన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయుటకు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ నాయకులతో 27 మంది సభ్యులతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

# ఆదివాసి ఐక్యవేదిక తలపతుల సంఘం ఆధ్వర్యంలో భద్రాచలంలో కోయ ఇలవేల్పుల పుస్తకవిష్కరణ

**పాల్గొన్న తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా. అరుణ్ కుమార్**
**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**





భౌగోళిక భారతదేశంలో ప్రతి చెట్టు పుట్ట కొండ నదులకు జంతువులకు పక్షులకు పేర్లు నామకరణం చేసిందే కోయలుఅఖండ భారత దేశంలో 18 దిక్కులు నూటక రాజ్యాల పరిపాల చేసింది కోయ భాషలోనేఈ దేశానికి సైన్స్ నేర్పిన ఆదివాసీలనే నేడు అనాగరికల గా చూడటం దుర్మార్గంనిప్పును జకముకరాయిని చిలుక కనుగొన్నది కోయలు

విత్తనం కనుగొన్నది కర్రు నాగలి కనుగొన్నది వ్యవసాయం నేర్పింది కోయలుఆర్కిటెక్చర్‌ను కనుగొన్నది కోయలు లిపిని భాషలను కనుగొన్నది కోయలు

తెప్ప నుండి నావను కనుగొని స్టీమర్ ప్రవేశపెట్టింది కోయలు ఎర్రకోటను కట్టింది కోయలు 18 శక్తి పీఠాలను కట్టింది కోయలు ఆకుపసర్లతో ఔషధ మొక్కల వైద్యాన్ని కనుగొన్నది కోయలుజ్ఞాన నిలయాలు నలంద తక్షశిల విశ్వవిద్యాలయాల్లో ఆనాడే ఏర్పాటు చేసింది కోయలురాజరిక పరిపాలన రాజనీతి శాస్త్రం ఆర్థిక శాస్త్రం ప్రవేశపెట్టింది కోయలుగణిత శాస్త్ర తొలి మూలాన్ని కనుగొన్నది కోయలుజీవపరిణామ సిద్ధాంతాన్ని డార్విన్ కనుగొనకముందే కోయలుకనుగొన్నారుభౌతిక శాస్త్ర సిద్ధాంతాన్ని న్యూటన్ కనుగొనకముందే ప్రకృతి నుంచి కోయలు కనుగొన్నారు

ఎడిషన్ కరెంట్ తయారు చేయకముందే నీటి నుంచి కరెంటు ఉత్పత్తి చేయవచ్చు అని కోయ తాళపత్రాలు చెప్పారు

2024లో చంద్రయాన్ - 2 చంద్రమండలం మీదికి పోయింది అని చెప్తున్నారు కానీ క్రీస్తుపూర్వమే కోయ రాజులు తొమ్మిది నవగ్రహాలను తిరిగి వాటి యొక్క పకృతి అంచనాలు తెలిపారు

ద్రవిడ భాషలు అన్నిటికీ మూలం కోయ గోండు భాషలు అలాంటప్పుడు కోయ భాషకి లిపి లేదని మీరు ఎలా అంటారు సింధు నాగరికత వారసులు సింధూలిపి ఆవిష్కర్తలు క్రీస్తుపూర్వం ఏడు వేల సంవత్సరాల ముందే వ్యాపారాలు చేసి ఓడరేవులు కట్టి ఈజిప్టు మెస్పటోమీయా లతో వ్యాపార సంబంధాలు నెలకొల్పి పట్టణాలు కట్టి డ్రైనేజీలు కట్టి ఒక గొప్ప నాగరికత ఏర్పాటు చేసిన ప్రజలు కోయలుధర్మం నీతి పకృతి సాంస్కృతిక సంబంధం ప్రకృతి జీవులతో గల సంబంధం ప్రతి దాన్ని పసిగట్టి పకృతి మిలిత జీవితాన్ని నేర్పింది కోయలుభారతదేశంలో ప్రాచీన యుగ కాలం నుంచే ఏది ఆహారం ఏది విషం అని ఇండీ జినసస్ ఆహార నియమాల్ని ప్రవేశపెట్టింది కోయలుమానవ శరీరానికి ఎటువంటి ఆహార నియమాలు ఉండాలో అనుభవించి తెల్లచీనగడ్డ నల్లచెనగడ్డ ఇప్ప పూలు లాంటి ఆహారాలు ప్రవేశపెట్టింది కోయలు

ఈ దేశానికి నాగరికత నేర్పిన కోయలు ఈ దేశానికి శాస్త్రీయ విధానాలు ప్రవేశపెట్టిన కోయలు ఈ దేశానికి భాషను ప్రవేశపెట్టిన ప్రజలు ఈ దేశానికి పరిపాలన విధానాన్ని నేర్పిన కోయలను ఈ దేశం అనాగరికలుగా చూస్తుంది కోయ రాజ్యాలను ఆక్రమించి కోయ రాజులను రాక్షసులుగా చిత్రీకరించి కోయ చరిత్రను హీన చరిత్రగా మార్చి ఈ దేశానికి శత్రువులుగా మార్చింది 78 ఏళ్ల స్వతంత్ర భారత దేశం అందుకే ఆదివాసి ప్రజలంతా చరిత్ర చదవాలి తెలుసుకోవాలి అక్షర జ్ఞానాన్ని పెంచుకోవాలి ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలి రాజరిక చరిత్ర ఆనవాళ్లను ఒలికిపుచ్చుకోవాలి యుద్ధ వీరుల ఆత్మ సైర్యాన్ని పెంపొందించుకోవాలి. ఈ సమాజంలో అగ్రవర్ణాల కంటే అగ్ర కులాల కంటే కోయ జాతి పరిపాలన విధానాలు రాజరిక విధానాలు గొప్పయనే ఆలోచనకి రావాలి ఆ విధంగా అన్ని రంగాల్లో మన జాతి ముంగటికి పోవాలని ఇలవేల్పు జాతరలను సంస్కృతి సాంప్రదాయాలను జీవన విధానాలను ఆచార వ్యవహార కట్టుబాట్లను పకృతి సంబంధాలను మెరుగుపరచుకోవాలని ఇందు క్రైస్తవ తదితర మతాల ఆచరణ కాకుండా మన తల్లిదండ్రులు మన పూర్వీకులు మనకు వారసత్వంగా ఇచ్చిన మన జాతర్లను సంస్కృతిని కాపాడుకునే విధంగా అంతరం ఐక్యమై అంతిమంగా మన జాతి అస్తిత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు

# నయీం ప్రధాన అనుచరుడు పులిమేటి శ్రీహరి కన్నుమూత



హైదరాబాద్ :నయీం ప్రధాన అనుచరుడు పులిమేటి శ్రీహరి కన్నుమూశాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సైదాబాద్ కరణ ్బాగ్‌లోని ఆయన నివాసంలో శనివారం ఉదయం తుదిశ్వాస విడిచాడు. భువనగిరిలో నయీం ఎన్‌కౌంటర్ తర్వాత సిట్, పోలీసుల ఒత్తిడితో 2017లో రంగారెడ్డి కోర్టులో పులిమేటి శ్రీహరి లొంగిపోయాడు. అనంతరం బెయిల్‌పై వచ్చినప్పటి నుంచి అజ్ఞాతంలోనే ఉంటున్నాడు. కాగా, పలు హత్యలు, భూ దందాలు, సెటిల్‌మెంట్లు, ఇతరత్రా కేసుల్లో అతను నిందితుడిగా ఉన్నాడు. ముసారంబాగ్ శ్మశన వాటికలో శ్రీహరి అంత్యక్రియలు చేయనున్నట్లుగా కుటుం బసభ్యులు తెలిపారు.

# ఇంటర్ ఫలితాల డేట్, టైం - వాట్సాప్ లోనే రిజల్ట్స్.. ఇలా చెక్ చేయండి..

హైదరాబాద్ :తెలంగాణ ఇంటర్ విద్యార్థులకు బిగ్ అప్డేట్. ఇంటర్ ఫలితాల విడుదల ముహూర్తం ఫిక్స్ చేసారు. ఈ మేరకు ఇంటర్మీడియట్ బోర్డు అధికారింగా ప్రకటన చేసింది. ఇదే సమయంలో ఈ సారి ఫలితాలను సులభంగా తెలుసుకునేందుకు విద్యార్థులకు కొత్త విధానం అందబాటులోకి తీసుకొచ్చారు. వాట్సప్ నెంబర్ కు మెసేజ్ చేయటం ద్వారా వెంటనే ఫలితాలు తెలిసే విధంగా అవకాశం కల్పించారు. సీఎం రేవంత్ ఈ సారి ఫలితాలను విడుదల చేయనున్నారు. విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఆత్రతుగా ఎదురుచూస్తున్న ఇంటర్ ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 12న మధ్యహ్నం12:30 గంటలకు జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఇంటర్ ఫస్ట్ అండ్ సెకంర్ ఇయర్ ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి తన చేతుల మీదుగా విడుదల చేయనున్నారు. కాగా, ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా 9.9 లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు అయ్యారు. వీరిలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 4,89,126 మంది, ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు 5,07,949 మంది ఉన్నారు. అయితే గతంలో జరిగిన తప్పులను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఫలితాల విడుదల విషయంలో ఇంటర్ బోర్డు తగిన జాగ్రత్తలు తీసుకుంది. పరీక్ష మార్కుల లెక్కింపులో ఎలాంటి తేడాలు జరగకుండా ఒకటి రెండు సార్లు మూల్యాంకనం చేసింది. అయితే కేవలం ఒకటి రెండు మార్కుల దగ్గర, ఒక్క పేపర్‌లో ఫెయిల్ అయిన విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రీ-వాల్యూయేషన్



చేసారు. ఈ సారి ఫలితాలను వాట్సప్ ద్వారా అందించేందుకు ఏర్పాట్లు చేసారు. గతంలో ఇదే విధానంలో హాల్ టికెట్లు విజయ వంత ్ంగా పంపిణీ చేయగా, ఇప్పుడు ఫలితాలను కూడా ఇదే రకంగా వాట్సప్ ద్వారా అందిస్తున్నారు. విద్యార్థులు తమ స్మార్ట్‌ఫోన్‌లో 8096958096 నంబర్‌ను సేవ్ చేసి 'హాయ్' అని మెసేజ్ పంపాలి.

# వేసవిలో షిర్డీ టూర్ వెళ్లొద్దామా.. తక్కువ ధరకే అద్భుతమైన టూర్ ప్యాకేజీ..

హైదరాబాద్ :భారతదేశంలో ఎన్నో ప్రముఖమైన పుణ్యక్షేత్రాలు, ఆధ్యాత్మిక ప్రదేశాలు, పర్యాటక ప్రాం తాలు ఉన్నాయి. కాశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకు ఎన్నో విశిష్టమైన ప్రదేశాలకు నిల యంగా మనదేశం ఉంది. ఇక మరికొన్ని రోజుల్లో సమ్మర్ సెలవులు ప్రారంభం కాను న్నాయి. అయితే ఫ్యామిలీతో కలిసి ఆధ్యాత్మిక ప్రదేశాలను విజిట్ చేయాలని ఉందా.. మీకోసం ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్?? టూరిజం కార్పొరేషన్ అద్భుతమైన ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ టూర్ లో భాగంగా తక్కువ ధరకే మీరు షిర్డీ టూర్ వెళ్లి రావొచ్చు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇక్కడ ఉన్నాయి. సాయిశివం పేరుతో ఇండియన్ రైల్వే క్యాట రింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ఈ టూర్ ను నిర్వహిస్తోంది. ఈ టూర్ లో భాగంగా తక్కువ ధరకే షిర్డీ టెంపుల్ తో పాటుగా నాసిక్ లోని త్రయంబకేశ్వర జ్యోతిర్లింగాన్ని దర్శి ంచుకునే అవకాశం ఉంది. ఈ మేరకు హైదరాబాద్ నుంచి ట్రైన్ జర్నీ స్టార్ట్ అవుతుంది. ప్రతి శుక్రవారం ఈ టూర్ ప్యాకేజీ



అందుబాటులో ఉంటోంది. ఈ టూర్ మొత్తం మూడు రాత్రులు, నాలుగు పగళ్లుగా కొనసాగుతోంది.

టూర్ లో భాగంగా తొలిరోజు హైదరాబాద్ లోని కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి సాయంత్రం 6 గంటల 40 నిమిషాలకు ట్రైన్ స్టార్ట్ అవుతుంది. అలా రాత్రంతా ప్రయా ణించిన తర్వాత తెల్లారి ఉదయం 7 గంటలకు నాగర్ సోల్ రైల్వే స్టేషన్ కు చేరుకుంటారు. అక్కడి నుంచి వాహనాల్లో షిర్డీకి వెళ్తారు. అక్కడే రూమ్ తీసుకుని ఫ్రెషప్ అయిన తర్వాత సాయిబాబా దర్శనం ఉంటుంది. ఇక మూడో రోజు నాసిక్ కు బయల్దేరుతారు. అక్కడ త్రయ ంబకేశ్వర్ జ్యోతిర్లింగాన్ని దర్శించుకుంటారు.

# నిజామాబాద్ డివిజన్ ఆబ్కారీ శాఖ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి.. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్




నిజామాబాద్ :పరుష పదజాలంతో ఉద్యోగులను దూషిస్తూ, వారి జీవితాలతో ఆడు కుంటున్న ఆబ్కారీ కమిషనర్ తీరునుతెలంగాణ ఉద్యోగుల జేఏసీ తీవ్రంగా ఖండించింది. 30 ఏళ్లు ఆబ్కారీ శాఖకు సేవలందించిన ఉత్తమ అధికారిగా పేరొందిన నిజామాబాద్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డిని అదే శాఖ కమిషనర్ అకారణంగా దూషించడం పట్ల చైర్మన్ లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ ఓడ్నాల రాజశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిజామాబాద్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డిపై ఆబ్కారీ కమిషనర్ వ్యవహరించిన తీరుపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారు డిమాండ్ చేశారు. ఆబ్కారీ శాఖ కమిషనర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ ఓడ్నాల రాజశేఖర్ డిమాండ్ చేశారు. అబ్కారీ శాఖ కమిషనర్ వ్యవహారంపై ప్రత్యక కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరపాలన్నారు.

# ఎక్కడ ఎన్నికలైనా కోట్లు కుమ్మరిస్తున్నారు.. గురుకులాలకు ఒక్క రూపాయి ఇవ్వరా.. ఎర్రోళ్ల శ్రీనివాస్ ధ్వజం



హైదరాబాద్ :గురుకులాలను పూర్తిగా నిర్వీర్యం చేశారని మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీని వాస్ మం డిపడ్డారు. కేసీఆర్ సృష్టించిన బ్రా ండ్‌ను నాశనం చేశారని విమర్శించారు. పేద విద్యా ర్థులంటే ఎందుకంత ద్వేషమని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో గురు కుల విద్యావ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని ఎ ర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. గురు కులాలు నాశనం కావడానికి కారణం ఎవరు అని ప్రశ్నించారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడానికేనా ఈ కుట్ర అని నిలదీశారు. గురు కలాలకు ఒక్క రూ పాయి కూడా ఇవ్వలేదని అన్నారు. సమస్యలపై విద్యార్థులు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఎర్రోళ్ల శ్రీనివాస్ మం డిప ్డ్డారు .గురుకులాలపై ఒక్క రోజైనా సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ చేసిండా అని ఎర్రోళ్ల శ్రీని వాస్ ప్రశ్నించారు. గురుకుల విద్యార్థుల మర ణా లకు సంతాపం తెలిపిండా అని నిలదీశారు. ముఖ్యమంత్రే కదా ఎందుకు ప్రశ్నించారు.

# నల్లగొండలో అంతరాష్ట్ర డీజిల్ దొంగల ముఠా అరెస్ట్

నల్లగొండ, ఏప్రిల్ 11: హైవేలపై ఆగి ఉన్న వాహనాలే లక్ష్యంగా అర్ధరాత్రి డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ఒక అంతరాష్ట్ర ముఠాను నల్లగొండ పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా అదనపు ఎస్పీ జి. రమేష్ శనివారం మీడియా సమావేశంలో ఈ ముఠాకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. చాలా కాలంగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన రహదారుల పక్కన నిలిపి ఉంచిన లారీలు, ఇతర భారీ వాహనాల ట్యాంకుల నుండి డీజిల్ దొంగలిస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నాయి.

ఈ క్రమంలో నిఘా పెంచిన పోలీసులు ఆరుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఒకరు మైనర్ కావడం గమనార్హం. అదుపులోకి తీసుకున్న నిందితుల వద్ద నుంచి సుమారు రూ. 40 లక్షల విలువైన ఆస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 1000 లీటర్ల డీజిల్, రెండు డీసీఎం వాహనాలు, 6 మొబైల్ ఫోన్లు, దొంగతనానికి వాడే ఇతర పనిముట్లు ఉన్నాయి. ఈ ముఠా సభ్యులపై గతంలోనే తెలుగు రాష్ట్రాల్లో 20కి పైగా కేసులు నమోదై ఉన్నట్లు అదనపు ఎస్పీ తెలిపారు. ఈ ముఠా అర్ధరాత్రి సమయాల్లో హైవేల వెంట ఆగి ఉన్న వాహనాలను గమనించి, డ్రైవర్లు నిద్రపోతున్న తరుణంలో అత్యంత వేగంగా డీజిల్ ట్యాంకుల సీల్ తొలగించి డీజిల్‌ను తమ వాహనాల్లోకి తరలించేవారు. హైవేలపై వాహనాలు నిలిపే డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.



# గజ్వేల్ రింగ్ రోడ్డు పనులపై ప్రభుత్వం చొరవ తీసుకోవాలి: రఘునందన్ రావు

సిద్దిపేట జిల్లా: గజ్వేల్ అభివృద్ధికి ఈ రింగ్ రోడ్డు కీలకమైనదని..నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేసేలా సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. ఈరోజు(శనివారం) గజ్వేల్ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న రింగ్ రోడ్డును రఘునందన్ రావు పరిశీలించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల నర్మెట్టకు వచ్చినప్పుడు అసంపూర్తిగా ఉన్నా గజ్వేల్ రింగ్ రోడ్డు వ్యవహారం గురించి వివరించానని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పుడు పరిష్కరిస్తామని సభ వేదికగా చెప్పారని ప్రస్తావించారు.

రింగ్ రోడ్డు పూర్తి కావడానికి 151 మీటర్ల భూ సేకరణ పెండింగ్‌లో ఉందని వెల్లడించారు. ఒక రైతుని పిలిచి ఒప్పించడంలో జిల్లా రెవెన్యూ యంత్రాంగం అంతా కూడా నిర్లక్ష్యంగా ఉన్నారని మండిపడ్డారు. రింగ్ రోడ్డు వ్యవహారంలో సమస్య ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి తానే స్వయంగా వచ్చి పరిశీలించానని తెలిపారు. జిల్లా ఎంపీగా భూమి ఇచ్చే రైతుతో మాట్లాడి ఈ పనులపై చొరవ తీసుకుంటానని అన్నారు. ఒక వేళ రైతు




భూమి ఇచ్చే వ్యవహారంలో అంగీకరించని పక్షంలో చట్టప్రకారం చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తానని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

# సిరిసిల్ల జిల్లాలో ఏకంగా ఏటీఎం మిషన్‌ను ఎత్తుకెళ్లిన దొంగలు.. పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే ఘటన

రాజన్న సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లాలో దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఏకంగా ఎస్‌బీఐ ఏటీఎం మిషన్‌ను ఎత్తుకెళ్లారు. శనివారం తెల్లవారుజామున ఏటీఎం మిషన్‌లోని నుంచి డబ్బులు తీసేయందుకు యత్నించారు. కానీ కుదరలేదు. దీంతో ఏకంగా ఏటీఎం మిషన్‌నే పెకిలించి, వాహనంలో తీసుకెళ్లిపోవడం స్థానికంగా కలకలం రేపుతోంది.

కాగా, పోలీస్ స్టేషన్‌కు కేవలం కూతవేటు దూరంలోనే ఉన్న ఏటీఎం కేంద్రం నుంచి దొంగలు మిషన్‌ను ఎత్తుకెళ్లడం ఇప్పుడు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఏటీఎం చోరీపై సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ మహేశ్ బీ గీతే, డీఎస్పీ




నాగేంద్రచారి ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. దొంగల కోసం డాగ్ స్క్వాడ్‌తో తనిఖీ చేయడమే కాకుండా, సీసీ టీవీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

# మరోసారి కూల్చివేతలకు సిద్ధమైన హైడ్రా.. ఐలాపూర్‌లో భారీగా సిబ్బంది మోహరింపు



సంగారెడ్డి జిల్లా :అమీన్‌పూర్ మండలం ఐలాపూర్‌లో హైడ్రా కూల్చివేతలకు సిద్ధమైంది. శనివారం ఉదయం భారీగా పోలీసులు, హైడ్రా అధికారులు అక్కడకు చేరుకున్నారు. ప్రభుత్వ, ఇనాం భూముల్లో ఈ భవనాలను గుర్తించి వాటికి పెన్సింగ్ వేసే అవకాశం ఉంది. ఈ క్రమంలో కిష్టారెడ్డిపేటలోని కేఏ రెసిడెన్సీ, క్రిస్టల్ డెవలపర్స్ భవనాల్లో ఉండే వారిని వెంటనే ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఉన్నఫళంగా ఖాళీ చేసి వెళ్లమంటే ఎక్కడికి వెళ్లాలంటూ.. ఆ రెండు భవనాల్లోని 45 ప్లాట్లలో అద్దెకు ఉంటున్న కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్న్త?న్నాయి. ఇక సర్వే నంబర్ 171, 172, 173, 174, 175, 212, 213 లో రెండుకరాల్లో నిర్మించిన న్యాయవాది ముఖీం గెస్ట్ హౌస్‌ను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారు.

# ఎట్టకేలకు రైతుల ఖాతాల్లో నిధుల జమ, ఫలించిన నిరీక్షణ..

హైదరాబాద్ :తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. రైతు భరోసా రెండో విడత నిధుల కోసం రైతులు వేచి చూస్తున్నారు. సుదీర్ఘ విరామం తరువాత ప్రభుత్వం ఈ నెలలో తొలి విడత రైతు భరోసా నిధులను విడుదల చేసింది. రెండు, మూడో విడత కోసం రైతులు నిరీక్షిస్తున్నారు. ఇదే సమయం లో ధాన్యం సేకరణ నిధుల జమ పైన ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. ధాన్యం సేకరణ డబ్బులు వారం రోజుల్లోనే జమ చేస్తామని ప్రకటించింది. రైతులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ధాన్యం సేకరణ నిధులను వారం రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని, అమ్మిన తర్వాత రైతులకు వారం రోజుల్లో డబ్బులను వారి బ్యాంక్ ఖాతాల్లోకి విడుదల చేస్తామని చెప్పారు. ఇక సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ డబ్బులు అందిస్తామని స్పష్టం చేసారు. ఈ నిధుల కోసం రైతులు ఇక నుంచి నెలల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 3.80 లక్షల మంది రైతులకు కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చినట్లు వెల్లడించారు. కాగా, ధరణి పోర్టల్ కారణంగా




చాలా మంది రైతులు నష్టపో యారని.. అందులో లొసుగులు కారణంగా నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు.

రైతు భరోసా రెండో విడత నిధుల పైనా క్లారిటీధరణి స్థానంలో కొత్తగా భూభారతి పోర్టల్ తీసుకొచ్చి ల్యాండ్ రికార్డుల్లో పారద ర్శకత తెచ్చి రైతుల కు మేలు చేస్తున్నామని చెప్పారు. అదే విధంగా రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని పొంగులేటి చెప్పుకొచ్చారు. రైతులకు రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.12 వేలు చొప్పున అందిస్తూ పెట్టుబడి సాయం అందిస్తున్నామని గుర్తు చేసారు. రైతు భరోసా తొలి విడత సాయం విడుదల చేశామని, ఈ నెలాఖరుల్లోగా అన్ని ఎకరాలకు అందిస్తామని పొంగులేటి చెప్పారు. తమ ప్రభుత్వంఎవరికి అన్నారు.

# విజయవాడలో అమానుషం.. పబ్లిక్ టాయిలెట్‌లో పసిపాపను వదిలి వెళ్లిన మహిళ

**విజయవాడ, ఏప్రిల్ 11 :** విజయవాడలో జరిగిన ఈ అమానుష ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. తనతో పాటు ఓ పసిబిడ్డను ఓ మహిళ తీసుకుని వచ్చి పబ్లిక్ టాయిలెట్‌లో వదిలి వెళ్లడం అందరినీ కలిచివేస్తోంది. నగరంలోని కృష్ణలంక ప్రాంతంలో అత్యంత దారుణమైన ఘటన వెలుగు చూసింది. ముక్కుపచ్చలారని ఓ పసిబిడ్డను ఆ మహిళ పబ్లిక్ టాయిలెట్‌లో వదిలివేసి వెళ్లింది.అసలేం జరిగిందంటే..?కృష్ణలంక వద్ద ఉన్న పబ్లిక్ టాయిలెట్‌కు ఓ మహిళ బిడ్డతో సహా వెళ్లింది. బాత్‌రూమ్ లోపల పసిపాపను కింద పడుకోబెట్టి, ఎవరికీ కనిపించకుండా బకెట్‌ను అడ్డుగా పెట్టి ఆమె అక్కడి నుంచి పరారైంది. కాసేపటి తర్వాత టాయిలెట్‌ను శుభ్రం చేయడానికి వెళ్లిన శానిటరీ సిబ్బంది, పాప ఏడుపు విని గమనించగా ఈ విషయం



బయటపడింది. సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు పాపను మెరుగైన వైద్యం కోసం పాత ప్రభుత్వ ఆస్పత్రి తరలించారు. ప్రస్తుతం పాప క్షేమంగా ఉన్నట్లు సమాచారం.పోలీసుల దర్యాప్తు..కృష్ణలంక పోలీసులు ఈ ఘటనను తీవ్రంగా పరిగణించి దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా, సదరు మహిళను తీసుకువచ్చిన ఆటోను పోలీసులు గుర్తించారు. ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, ఆమె ఆటో ఎక్కడ ఎక్కింది, ఎక్కడ దిగిందనే వివరాలు తెలిశాయి. పాపను వదిలేసిన అనంతరం ఆ మహిళ నేరుగా రైల్వే స్టేషన్‌కు వెళ్లి, అక్కడ ఓ రైలు ఎక్కి పారిపోయినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ మేరకు కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేసి, ఆ మహిళ ఎవరు?, పాప ఆమె సొంత బిడ్డయేనా?, ఎందుకు వదిలి వెళ్లాల్సి వచ్చింది? అనే కోణంలో చేశారు.

# పోలీసులపై ప్రేమోన్మాది దాడి.. కాల్పుల్లో నిందితుడికి గాయాలు



**అమరావతి :** కడప జిల్లా ఖాజీపేటలో యువతి గొంతు కోసి హత్య చేసిన నిందితుడు ప్రేమోన్మాది వెంకటేశ్ శనివారం పోలీసుల పై దాడి చేశారు. పోలీసులు జరిపిన కాల్పుల్లో నిందితుడికి గాయాలు అయ్యాయి . యువతిపై దాడి, హత్య అనంతరం నిందితుడు వెంకటేశ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.కాగా శనివారం తెల్లవారుజామున నిందితుడిని మైదుకూరు నుంచి వేరే ప్రాంతానికి తరలిస్తుండగా తప్పించుకునేందుకు యత్నించి ఇద్దరు కానిస్టేబుళ్లను గాయపరిచాడు. పరారవుతున్న వెంకటేశ్‌పై పోలీసులు కాల్పులు జరపడంతో గాలిలోకి మూడు రౌండ్ల కాల్పులు, నిందితుడి కాళ్లపై మరో రౌండ్ కాల్పులు జరిపి పట్టుకున్నారు. కాల్పుల్లో గాయపడ్డ నిందితుడిని అందిస్తున్నారు.

## ఏకాంతంగా ఉన్న జంటలను రహస్యంగా వీడియోలు తీసి బ్లాక్ మెయిల్.. మాచెర్ల ఏఎస్సై నిర్వాకం



**పల్నాడు జిల్లా :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా ఓ ఏఎస్సై నిర్వాకం చర్చనీయాంశంగా మారింది. పర్యాటక ప్రాంతాల్లోని పార్కుల్లో ఏకాంతంగా గడుపుతున్న జంటలను మాచర్ల ఏఎస్సై శ్రీనివాస్ రహస్యంగా వీడియోలు తీసి బ్లాక్‌మెయిల్ చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏఎస్సై దందాకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళ్తే.. మాచర్ల నియోజకవర్గ పరిధిలోని పర్యాటక ప్రాంతాలకు వచ్చే ప్రేమికులు, కళాశాల విద్యార్థులే లక్ష్యంగా ఏఎస్సై శ్రీనివాస్ దందాలకు పాల్పడుతున్నాడు. జమ్మల మడుగుకు చెందిన ఓ ఆటోడ్రైవర్‌తో జంటలు సన్నిహితంగా ఉన్న వీడియోలు తీయించి, వారిని స్టేషన్‌కు తీసుకెళ్తానంటూ బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నాడు. డబ్బులు ఇవ్వలేని యువతులను తన కోరిక తీర్చాలంటూ లైంగికంగా వేధిస్తున్నట్లు కూడా తీవ్ర ఆరోపణలు ఉన్నాయి.ఇటీవల మాచర్లలోని ఓ వ్యాపారి, ఓ మహిళతో ఏకాంతంగా ఉన్న వీడియో తీసి, వారిని బెదిరించి పలుమార్లు డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మాచర్ల పోలీస్ స్టేషన్‌లోనే పనిచేస్తున్న మరో ఎస్సై, కానిస్టేబుల్‌కు కూడా ఈ దందాలో భాగం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై జిల్లా ఎస్పీ కృష్ణారావు స్పందించారు. విషయం తమ దృష్టికి వచ్చిందని, దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# మాచర్ల ఏఎస్సై శ్రీనివాసరావు సస్పెన్షన్.. ఏం చేశాడో తెలిస్తే షాక్ అవుతారు..

**పల్నాడు జిల్లా:** పోలీసులంటే సమాజానికి రక్షణగా నిలిచే కవచం లాంటి వారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సంఘ విద్రోహ శక్తులను ఎప్పుడూ అడ్డుకుంటుంటారు. ఎలాంటి సందర్భం ఎదురైనా ప్రజలకు తామున్నామంటూ రక్షణగా నిలుస్తుంటారు. అలాంటి పోలీసులే గాడి తప్పితే సమాజం ఏమవుతుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తాజాగా అలాంటి పనే చేసిన ఓ పోలీసు.. ఆ వృత్తికే కళంకంగా మారాడు. విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో చివరికి సస్పెన్షన్‌కు గురయ్యాడు. అతను చేసిన పని చూసి డిపార్ట్మెంట్ మట్టుత్తం ముక్కున వేలేసుకుంటోంది.



మాచర్ల ఏఎస్సై శ్రీనివాసరావుపై సస్పెన్షన్ వేటు పడింది. విద్యార్థినిలు, మహిళలను వేధిస్తుండడంతో ఉన్నతాధికారులు అతనిపై చర్యలు తీసుకున్నారు. నియోజకవర్గంలో పర్యాటక ప్రదేశాలకు వెళ్లే విద్యార్థినిలు, మహిళలను టార్గెట్ చేశాడు ఏఎస్సై శ్రీనివాసరావు. ప్రేమ జంటల వీడియోలు తీసి బెదిరింపులకు దిగేవాడు. అడిగినంత డబ్బు ఇవ్వాలని, ఆపై తన కోరిక తీర్చాలని బెదిరించేవాడు. తాను చెప్పినట్లు వినకపోతే వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తానంటూ హెచ్చరించేవాడు. మాచర్ల మండలానికి చెందిన ఓ ఆటో డ్రైవర్ కూడా ఏఎస్సైకు సహకరించాడు. వీడియోలు తీసి శ్రీనివాసరావుకు పంపేవాడు.వీరిద్దరూ కలిసి ఈ దందా నిర్వహించేవారు. ఇటీవల స్థానిక వ్యాపారి ఒకరు ఓ మహిళతో వెళ్లారు. వారిద్దరు సన్నిహితంగా ఉన్న వీడియోలను తీసి నగదు వసూలు చేశారు. పర్యాటక ప్రాంతాలకు వెళ్లే వారి సంఖ్య అధికంగా ఉండడం, అతని ఆగడాలు పెరిగిపోవడంతో పాపం పండింది. ఏఎస్సై వీడియోలు సోషల్ మీడియాలో లీక్ కావడంతో వారి దందా వెలుగులోకి వచ్చింది. ఈ విషయం కాస్తా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. దీంతో విచారణ చేపట్టి ఏఎస్సై శ్రీనివాసరావును విధుల నుంచి తొలగించారు.

# భానుడి భగభగలు, పిడుగులతో భారీ వర్షాలు ఈ ప్రాంతాలకు తాజా హెచ్చరికలు..

**అమరావతి :** తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణం నెలకొంది. ఒక వైపు ఎండలు మండుతుంటే.. మరో వైపు వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర తవి ళనాడు, పరిసర ప్రాంతాలపై నున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. అదే విధంగా ఇతర ప్రాంతాల్లో వడగాల్పులు.. ఉష్ణోగ్రతలు పెంఱతాయని అప్రమత్తం చేసింది. రానున్న మూడు రోజులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.ఒడిశా, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌ను ఆనుకొని ఉపరితల ఆవర్తనం కొనసా గుతఒదని వాతా వరణ శాఖ వెల్లడించింది. ఇదే సమయంలో మారుతున్న వాతావరణ పరిస్థితుల వేళ పలు జిల్లాలకు కీలక సూచనలు



చేసింది. కొన్ని ప్రాంతాల్లో ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం సవుద్ర మట్టానికి 0.9 కి.మీ. ఎత్తులో కొనసాగుతోందని, ఉత్తర తమిళనాడు పరి వాహక ప్రాంతంలో సముద్ర మట్టానికి 1.5 కి.మీ. ఎత్తులో ఉందని పేర్కొంది. ఈ ప్రభావంతో ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర, రాయల సీమలో అక్కడక్కడా ఉరుములు మెరుపులతో జల్లులకు అవకాశం ఉందని ప్రకటించింది. కాగా, రానున్న మూడు రోజులపాటు రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భగ్గుమనే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏపీ, కర్ణాటకలో ఉష్ణోగ్రతలు పెరగనున్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది.కాగా, ఉదయం ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఇక.. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4గఒటల మధ్య చాలాచోట్ల 40 డిగ్రీల కు మించి ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. కోస్తా, రాయలసీమ జి ల్లాల్లో ఏప్రిల్ 11న తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నెల 12వ

# సాయిరెడ్డి సంచలన ప్రకటన, టార్గెట్ ఫిక్స్..

**అమరావతి :** ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారు తున్నాయి. వైసీపీ వీడి రాజకీయాల నుంచి తప్పుకున్న మాజీ ఎంపీ సాయిరెడ్డి సంచలన ప్రకటన చేసారు. బీజేపీ చేరుతారని.. తిరిగి వైసీ పీలోకి వస్తారనే ప్రచారం వేళ తన భవిష్యత్ నిర్ణయం పై స్పష్టత ఇచ్చారు. గతంలోనే ఈ మేరకు సంకేతాలు వచ్చినా.. ఇప్పుడు అధికారికంగా తేల్చి చెప్పారు. కొత్త మార్గం ఎంచుకున్నారు. తన లక్ష్యం ఏంటో స్పష్టం చేసారు.వైసీపీ మాజీ నేత సాయిరెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమి తరువాత జగన్ కోటరీ కాంఇంగా తాను పార్టీ వీడుతున్నట్లు ప్రకటించారు. ఆ తరువాత లిక్కర్ కేసులో సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. ఆ కేసులో కర్త, కర్మ, క్రియ అంతా రాజ్ కేసిరెడ్డి అని చెప్పుకొచ్చారు. జగన్ కోటరీ నష్టం చేస్తుందని ఆరోపించారు. తాజాగా అమరావతి చట్ట బద్దత బిల్లు ఆమోదం



తరువాత తన అభిప్రాయం వెల్లడించారు. రాజ్యసభలో రేణుకా చౌదరి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ... వైసీపీ ఎంపీలు తమ అధినేతను దూషిస్తుంటే స్పందించరా అంటూ నిలదీసారు. ఇక.. సాయిరెడ్డి తిరిగి వైసీపీలోకి వస్తారని ప్రచారం జరుగుతున్న వేళ ఈ రోజు తన భవిష్యత్ ఆలోచనలు ఏంటో స్పష్టం చేసారు. కొంత కాలంగా సాయిరెడ్డి మీడియా రంగంలోకి ప్రవేశిస్తారనే వాదన ఉంది. ఇప్పుడు స్వయంగా సాయిరెడ్డే తాను మీడియా ఛానల్ ప్రారంభిస్తున్న ట్లు ప్రకటించారు.రూటు మార్చిన సాయిరెడ్డిసాయిరెడ్డి సోషల్ మీడియా వేదికగా కీలక ప్రకటన చేసారు. త్వరలో తాను డిజిటల్ మీడియా ప్లాట్ ఫాం ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషల్లో ప్రారంభిస్తామని.. ఎవరికీ మద్దతు లేకఒండా.. నిష్పక్షపాతంగా నిర్వహిస్తామని చెప్పారు. వాస్తవాలనే చెబుతామని సాయిరెడ్డి వెల్లడించారు. ప్రజలకు గొంతుకగా.. వాస్తవ అంశాలను వివరిస్తూ సామాన్యులు, మహిళలు, యువత, రైతులు, శ్రామికులతో పాటుగా అందరి పక్షాన నిలుస్తామని చెప్పుకొచ్చారు. ఎవరికీ అనుకూలం, ప్రతికూలం కాదని.. ఏ పార్టీకి మద్దతుగా నిలవదని చెబుతూనే.. స్వతఒత్రంగా తన మీడియా ప్లాట్ ఫాం ఉంటుందని స్పష్టం చేసారు. అదే విధంగా డిజిటల్ మీడియాతో పాటుగా ప్రకటించారు.

# యాక్సిడెంట్ బాధితులకు క్యాష్ లెస్ ట్రీట్మెంట్ ఆస్పత్రులకు ఆదేశాలు..

**అమరావతి :** రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే ఆస్పత్రులకు తరలించి చికిత్స అందించడంలో వైఫల్యం కారణంగా దేశంలో ఎంతో మంది రోజూ చనిపోతున్నారు. అలాంటి వారిని వెంటనే గుర్తించి ఆస్పత్రులకు తరలిస్తే డబ్బు లు కట్టాల్సి ఉంటుందనే కారణంతో ఎవరూ ముందుకు రావడం లేదు. దీంతో కేంద్రం తాజాగా ఈ రెండు సమస్యలకు పరిష్కారం చూపింది. ఇందులో రోడ్డు ప్రమాద బాధితుల్ని వెంటనే ఆస్పత్రులకు తరలించే వారికి ఎలాంటి కేసుల్లేకుండా చూడటంతో పాటు పారితోషికం అందించాలని నిర్ణయించింది. దీంతో పాటు ఆస్పత్రుల్లో చేర్చాక వారి చికిత్సకు లక్షన్నర ఖర్చు భరించేందుకు సిద్ధమైంది.రోడ్డు ప్రమాద బాధితులకు క్యాష్ లెస్ చికిత్స రోడ్డు ప్రమాద బాధితుల్ని ఆస్పత్రులకు తరలించాక వారికి అయ్యే చికిత్సలో లక్షన్నర వరకూ ప్రభుత్వాలు భరించేలా రూపొందించిన పీఎం-రాహత్ కేంద్రం తాజాగా అమల్లోకి తెచ్చింది. దీన్ని ఇప్పుడు ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలోనూ అమలు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం నెట్ వర్క్ ఆస్పత్రులకు వైద్యారోగ్యశాఖ ఆదేశాలు జారీ చేసింది. పీఎం-రాహత్ పథకాన్ని ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా అమలుకు అవసరమైన చర్యలు పూర్తి చేస్తున్నట్లు వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ పథకం ట్రస్టు అనుబంధ గుర్తింపు పొంది ఆర్థో, పాలీట్రామా సేవలు అందు బాటులో ఉన్న 687 ప్రైవేట్, 17 ప్రభుత్వాసుపత్రుల్లో అమలు చేస్తున్నట్లు ప్రకటించారు.పీఎం-రాహత్ పథకం అమలు కోసం ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు కార్యాలయంలో ఓ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు



చేశారు. రోడ్డు ప్రమాద బాధితుల ఆర్థిక పరిస్థితులు, స్థానికతతో సంబంధం లేకుండా ఎవరికైనా సరే అసుపత్రుల్లో చేరినప్పుడు తక్షణ సాయం కింద ఏడు రోజులపాటు లేదా రూ. 1.5 లక్షల విలువైన వైద్యాన్ని ఉచితంగా అసుపత్రులు అందించాలని మంత్రి ఆదేశించారు. దీంతో బాధితులు ఇన్ పేషెంట్లుగా 7 రోజులు పాటు ఆస్పత్రుల్లో ఉండేందుకు అవకాశం కలుగుతుందన్నారు. రోడ్డు ప్రమాద క్షతగాత్రులు ఆస్పత్రులకు వచ్చినప్పుడు ప్రమాద స్థలం, ఇతర వివరాలు ఆన్లైన్ లో నమోదు చేస్తే వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు సమాచారం వెళ్తుశీది. 24 గంటల్లోగా పోలీసులు ప్రమాద వివరాలపై ఆస్పత్రులకు నిర్ధారణ చేస్తారు. అప్పుడు క్షతగాత్రులకు అందే చికిత్స ప్రమాద కేసుల పరిధిలోనికి వస్తుంది. ఇందుకు అనుగుణంగా చికిత్స, చెల్లింపులు, ఇతర చర్యలు ఉంటాయి. ఈ ప్రక్రియ మొత్తం ఆన్ లైన్ లోనే జరుగుతుంది. దీని కోసం నెట్ వర్క్ ఆస్పత్రులకు లాగిన్ సౌకర్యం కల్పించారు. దీంతో ఆయా ఆస్పత్రులు తమ వద్దకు బాధితులు రాగానే ప్రస్తుత విధానంలో మాదిరిగానే లాగిన్ ద్వారా కేసుల వివరాలను ప్రీ ఆథరైజేషన్ కోసం పంపాలి. ఇది అందిన వెంటనే జారీ చేస్తారు.

# తిరుమల, తిరుపతి దేవస్థానానికి రూ.30 లక్షలు విరాళం



**తిరుమల :** తిరుమల, తిరుపతి దేవస్థానానికి ఇద్దరు భక్తులు రూ. 30 లక్షలు వివిధ సంస్థలకు విరాళాలు అందించారు . కదిరికి చెందిన సిద్ధిసాయి రైస్ మిల్ యజమాని కె.వెంకటేష్ శనివారం టీటీడీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టు రూ. 10 లక్షలు, గోసంరక్షణ ట్రస్టుకు రూ. 10 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీలను అందజేశారు. అదేవిధంగా తిరుపతికి చెందిన లక్కీ4యూ ఎగ్జిమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ. 10,01,116 విరాళంగా అందించారు. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

# బెంగళూరు, మైసూర్ కు ప్రత్యేక రైళ్లు ఏపీలో హాల్ట్ స్టేషన్లు




**అమరావతి :** వేసవి ప్రయాణికుల రద్దీని తగ్గించడానికి రైల్వే అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. రెండు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రకటించారు. ఏపీ మీదుగా రాకపోకలు సాగించే రైళ్లు ఇవి. తొలి రైలు ఆదివారం పట్టాలెక్కనుంది. ఈ నెల 29వ వ తేదీ వరకు అవి అందుబాటులో ఉంటాయి. బెంగళూరు, మైసూరు నుండి వివిధ గమ్యస్థానాల మధ్య నడిచే ఈ రైళ్ల రాకపోకలు తేదీలు, సమయాల వివరాలను అధికారులు విడుదల చేశారు.బెంగళూరు- బలుర్‌ఘాట్‌ఈ నెల 12, 19, 26 తేదీల్లో (ఆదివారాలు) ఉదయం 8:50 నిమిషాలకు ఎస్ఎంవీటీ బెంగళూరు నుండి బయలుదేరే నంబర్ 06561 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ మూడో రోజు తెల్లవారు జామున 6 గంటలకు బలుర్‌ఘాట్ కు చేరుకుంటుంది.

# అమరావతి ఖర్చు అసలు లెక్క ఇదీ..

**అమరావతి :** అమరావతి కేంద్రంగా కీలక చర్చ సాగుతోంది. అమరావతికి చట్ట బద్దత కల్పిస్తూ పార్లమెంట్ లో ఆమోదించారు. దీంతో, అమరావతి కేంద్రంగా నిర్మాణాలు.. పెట్టబడులు వేగం పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో మాజీ సీఎం జగన్ తీసుకొచ్చిన మా వీగన్ ప్రతిపాదన పైన రాజకీయంగా విమర్శలు వస్తున్నాయి. అమరావతి ఖర్చు పైనా కొత్త చర్చ మొదలైంది. దీంతో, మంత్రి నారాయణ అమరావతిలో చేస్తున్న ఖర్చు గురించి స్పష్టత ఇచ్చారు.అమరావతిలో నిర్మాణాలు.. ఖర్చు గురించి మంత్రి నారాయణ కీలక అంశాలను ప్రస్తావించారు. రాజధాని అమరావతి నిర్మాణ ప్రాజెక్ట్‌పై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అమరావతిలో పనులు వేగంతో మూడు షిఫ్టుల్లో జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అధికారుల భవనాలు మే నెలాఖరుకు పూర్తవుతాయని చెప్పారు. మే నెలాఖరు నాటికి 90 శాతం ప్రభుత్వ భవనాలు సిద్ధమవుతాయని వెల్లడించారు. ట్రంక్ రోడ్లు, లేఅవుట్ పనులు 2027 నాటికి పూర్తి అవుతాయని, ఐకానిక్ టవర్లు సహా ప్రధాన నిర్మాణాలు 2028 ఆగస్టు నాటికి సిద్ధం



చేస్తామని మంత్రి వెల్లడించారు. మూడు సంవత్సరాల్లో అమరావతి ఫస్ట్ ఫేజ్ పూర్తి చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. రాజధాని సెల్ఫ్ సస్టైనబుల్ సిటీ కాదన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమన్నారు. 2014లోనే ల్యాండ్ పూలింగ్ ద్వారా స్పష్టమైన ప్రణాళిక రూ పొందించామని చెప్పారు.తొలి విడత నిర్మాణలు వచ్చే ఏడాదికి పూర్తికాగా, భవిష్యత్తులో భూముల విలువ పెరుగుదల దృష్ట్యా 5 వేల ఎకరాలు రిజర్వ్ చేసినట్లు తెలిపారు. ఆ భూముల విలువతో తీసుకున్న రుణాలు చెల్లించే విధంగా ప్లాన్ చేశామని వివరించారు. రాజధాని ఖర్చులపై తప్పుదారి పట్టించే ప్రచారం జరుగుతోందని.. స్క్వేర్ ఫీట్ ధరలను వక్రీకరిస్తున్నారని మంత్రి ఆరోపించారు. హైద రాబాద్ సెక్రటేరియట్‌లో వేలు, తెలిపారు.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY

# జననాయగన్ లీక్‌ను బీజేపీతో ముడిపెట్టొద్దు: అన్నామలై



**కోయంబత్తూరు:** సెన్సార్ బోర్డు సమస్యలతో విడుదలలో జాప్యమైన విజయ్ 'జననాయగన్' సినిమా ఇప్పుడు థియేటర్‌కు రాకుండానే ఇంటర్‌నెట్‌లో లీక్ కావడం హాట్‌టాపిక్ అయింది. దీనిపై దక్షిణాది పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు సోషల్ మీడియాలో ఘాటుగా స్పందించారు. దీనికి తాజాగా రాజకీయ రంగు కూడా పులుముకుంటోంది. ఈ చిత్రం ఆన్‌లైన్‌లో లీక్ కావడం వెనుక కేంద్ర మంత్రి ఎల్.మురుగన్ పాత్ర ఉందంటూ టీవీకే ఆరోపణలు చేసింది. అయితే ఈ రోపణలను తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై వెంటనే ఖండించారు. ఇవి రాజకీయ దిగజారుడు ఆరోపణలుగా కొట్టివేశారు. 'జననాయగన్' సినిమా లీక్ కావడం చట్టవిరుద్ధమైన చర్య అని, ఈ చిత్రం పైరేటెడ్ వెర్షన్‌కు ప్రజలు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కోయంబత్తూరులో పార్టీ అభ్యర్థి తరఫు ప్రచారం సాగిస్తున్న అన్నామలై శనివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ, ఈ వివాదంలోకి బీజేపీని ఎందుకు లాగుతున్నారని ప్రశ్నించారు. సినిమాల విడుదల, లీక్ వ్యవహారాల్లో పార్టీకి ఎలా ప్రమేయం ఉంటుందని నిలదీశారు. వదంతులు వ్యాప్తి చేస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్వార్థ ప్రయోజనాల కోసం బీజేపీని ఇందులోకి లాగడం సరికాదని చెప్పారు. టీవీకే ఆరోపణకు ఖండనకేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రిగా ఉన్న మురుగన్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ)పై తన పరపతిని ఉపయోగించి సినిమాను లీక్ చేయించారని ఈనెల 10న టీవీకే నేత ఆధవ్ అర్జున ఆరోపించారు. థియేటర్‌లో విడుదలకు ముందే ఆన్‌లైన్‌లో సినిమా లీక్ అయ్యేందుకు ఆయన ఉదయనిధి స్టాలిన్ సహకారం తీసుకున్నారని అన్నారు. దీనిపై అన్నామలై స్పందిస్తూ, టీవీకే మద్దతుదారులు, నేతలు కొందరు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. సీబీఎఫ్‌సీని బీజేపీ కంట్రోల్ చేయదని, సినిమా ప్రొడక్షన్ విషయంలో కానీ, విడుదల విషయంలో కానీ బీజేపీ ప్రమేయం లేదని స్పష్టంచేశారు. నేను కూడా విజయ్ అభిమానినేవిజయ్ అభిమానులలో తాను కూడా ఉన్నానని, అధికారికంగా సినిమా విడుదల కాగానే థియేటర్‌కు వెళ్లి సినిమా చూస్తానని అన్నామలై చెప్పారు. ఒక సినిమా వెనుక ఎంతోమంది కష్టం, ప్రొడక్షన్ కంపెనీల పెట్టుబడులు వంటివి ఎన్నో ఉంటాయని, ప్రజలు ఆన్‌లైన్‌లో లీక్ అయిన వీడియోలను చూడకుండా వాటికి కోరారు.

# హాస్టల్‌లో బాలుడిపై అసహజ లైంగిక దాడి, హత్య.. గార్డ్ అరెస్ట్



**పాట్నా:** రెసిడెన్షియల్ స్కూల్ హాస్టల్‌లో ఒక బాలుడిపై అసహజ లైంగిక దాడి జరిగింది. ఆ తర్వాత దారుణ హత్యకు గురయ్యాడు. బాలుడి హత్యపై పోలీసులు దర్యాప్తు చేశారు. నిందితుడైన హాస్టల్ గార్డ్‌ను అరెస్ట్ చేశారు. బీహార్‌లోని జెహానాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఒక రెసిడెన్షియల్ స్కూల్ హాస్టల్‌లో ఉంటున్న ఐదేళ్ల బాలుడు అనుమానాస్పదంగా మరణించాడు. ఏప్రిల్ 6న అతడ్ని ప్రైవేట్ ఆసుపత్రిలో అడ్మిట్ చేసినట్లు బాలుడి తండ్రికి హాస్టల్ నిర్వాహకుడు ఫోన్ చేసి సమాచారం ఇచ్చాడు. దీంతో బాలుడి కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకున్నారు.

కాగా, కుమారుడి గొంతు, ప్రైవేట్ భాగం. పొత్తి కడుపు ఎడమ వైపు కోసిన గాయాలు ఉండటాన్ని బాలుడి తండ్రి గమనించాడు. ఆసుపత్రి డాక్టర్ల సూచన మేరకు పాట్నాలోని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు అతడ్ని తరలించారు. అయితే ఆ బాలుడు మరణించినట్లు అక్కడి వైద్యులు నిర్ధారించారు. మరోవైపు బాలుడి తండ్రి ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేట్టారు. హాస్టల్ నిర్వాహకుడు తరుణ్ కుమార్, ఒక ఉపాధ్యాయుడు, ఇద్దరు సిబ్బందిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. స్కూల్ క్యాంటీన్ గార్డ్ అయిన 46 ఏళ్ల ముఖేష్ అలియాస్ సుదామాపై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఆధారాల మేరకు అతడ్ని అదుపులోకి తీసుకుని పశ్నించగా నేరాన్ని ఒప్పుకున్నాడు.

కాగా, ఏప్రిల్ 5న ఆదివారం రాత్రి ముఖేష్ ఆ బాలుడ్ని తన గదిలోకి పిలిచాడని, అసహజ లైంగిక దాడికి పాల్పడ్డాడని పోలీస్ అధికారి తెలిపారు. ఆ బాలుడు తనను అరెస్ట్ చేయిస్తాడనే భయంతో బ్లేడ్‌తో గొంతు కోసి హత్య చేశాడని, మృతదేహాన్ని హాస్టల్ మెట్లపై పడేశాడని చెప్పారు. నిందితుడు ముఖేష్‌ను అరెస్ట్ చేశామని, హత్యకు వినియోగించిన బ్లేడ్‌ను అతడి గది నుంచి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అయితే చాలా కాలం కిందట ముఖేష్ భార్య అతడ్ని విడిచిపెట్టి వెళ్లిపోయినట్లు తెలిసిందని పోలీస్ అధికారి తెలిపారు.

# యూపీఐ పేమెంట్స్‌కు పదేళ్లు పూర్తి.. 49 శాతం వాటాతో భారత్‌దే అగ్రస్థానం..




**న్యూఢిల్లీ:** భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ఇవాళ్టితో పదేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కీలక వివరాలను వెల్లడించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న రియల్-టైమ్ చెల్లింపుల లావాదేవీల్లో ఏకంగా 49 శాతం వాటాతో భారత్ అగ్రస్థానంలో నిలిచిందని తెలిపింది. గణాంకాల ప్రకారం.. కేవలం 2026 జనవరి నెలలోనే యూపీఐ ద్వారా 21.70 బిలియన్ల లావాదేవీలు జరిగాయి. వీటి విలువ రూ.28.33 లక్షల కోట్లు. దేశంలోని మొత్తం రిటైల్ డిజిటల్ లావాదేవీల్లో 81 శాతం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొన్నది. ప్రారంభమైన నాటి నుంచి లావాదేవీల పరిమాణంలో 12,000 రెట్లు, విలువలో 4,000 రెట్లకు పైగా వృద్ధిని యూపీఐ నమోదు చేసింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ సైతం యూపీఐని ప్రపంచంలోనే అతిపెద్ద రియల్-టైమ్ చెల్లింపుల వ్యవస్థగా అభివర్ణించింది. కేవలం లావాదేవీల సంఖ్యకే పరిమితం కాకుండా యూపీఐ సామాన్యుడి జీవితంలో కూడా భాగమైంది. ఆటోరిక్షా డ్రైవర్ల నుంచి వీధి వ్యాపారులు, గ్రామీణ మార్కెట్ల వరకు యూపీఐ సేవలు విస్తరించాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య, అధికారిక, అనధికారిక ఆర్థిక వ్యవస్థల మధ్య అంతరాన్ని తగ్గించి, ఆర్థిక సమ్మిళితత్వానికి మార్గం వేసిందని ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొన్నది. భారత యూపీఐ వ్యవస్థ పనితీరు, భద్రత, వేగాన్ని ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ లాంటి అంతర్జాతీయ సంస్థలు ప్రశంసించాయి. ప్రస్తుతం యూఏఈ, సింగపూర్, ఫ్రాన్స్, శ్రీలంక, మారిషస్ సహా 8 దేశాల్లో యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చాయి. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా యూపీఐ లైట్, యూపీఐ ఆటోపే, క్రెడిట్ ఆన్ యూపీఐ వంటి కొత్త సేవలను కూడా అందుబాటులోకి తెచ్చారు.

దశాబ్ద కాలంలోనే దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ వ్యవస్థ, నేడు ప్రపంచానికే ఆదర్శంగా నిలవడం గమనార్హం.

# ఆర్టెమిస్-2 వెనుక భారతీయ సంతతి వ్యక్తి.. అమిత్ క్షత్రియా గురించి మీకు తెలుసా



**న్యూఢిల్లీ:** అమిత్ క్షత్రియా ప్రస్తుతం నాసా అసోసియేట్ అడ్మినిస్ట్రేటర్. తాజాగా నాసా చేపట్టిన ఆర్టెమిస్2 ప్రాజెక్టులో ఈయనే కీలక వ్యక్తి. భారత సంతతికి చెందిన శాస్త్రవేత్త ఆయన. నాసా స్పేస్ ఏజెన్సీలో ఈయన రికార్డు అనితరసాధ్యంగా ఉంది. చంద్రుడిని వ్యోమగాములు చుట్టి వచ్చిన ఆర్టెమిస్2 మిషన్‌లో అత్యంత కీలక పాత్ర పోషించారు. ఫస్ట్ జనరేషన్ ఇండియన్ ఇమ్మిగ్రాంట్స్‌కు క్షత్రియ జన్మించారు. విస్కన్‌సన్ ఆయన జన్మస్థలం. ప్రస్తుతం ఏజెన్సీలో ఉన్న హైయ్యస్ట్ ర్యాంకింగ్ సివిల్ సర్వెంట్. అడ్మినిస్ట్రేటర్ జేర్డ్ ఇజాక్‌మాన్‌కు సీనియర్ సలహాదారుడు కూడా.

వాషింగ్టన్‌లో ఉన్న నాసా హెడ్‌క్వార్టర్స్‌లో అసోసియేట్ అడ్మినిస్ట్రేర్‌గా ఉన్నారు. ఆ ఏజెన్సీకి చెందిన చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కూడా ఈయనే. కాలిఫోర్నియాలోని పసడేనాలో ఉన్న కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మ్యాథమెటిక్స్ సబ్జెక్ట్‌లో బీఎస్సీ చదివారు. ఆస్టిన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో ఎంఏ మ్యాథమెటిక్స్ చదివారు. విసన్‌సన్‌లోని బ్రూక్‌ఫీల్డ్‌లో జన్మించారు. అయితే టెక్సాస్‌లోని హ్యూస్టన్ సమీపంలో ఉన్న శివారు ప్రాంతమైన క్యాటీని హోమ్‌టౌన్‌గా ఆయన చెప్పుకుంటారు. నాసా ప్రయోగాలకు కేంద్రమైన జాన్సన్ స్పేస్ సెంటర్‌లో చిన్నతనం నుంచి అంతరిక్ష పరిశోధనలను వీక్షించేవారు. హ్యూస్టన్ సమీపంలోనే ఉండడం వల్ల అంతరిక్ష పరిశోధన అంశాల్లో ఆయనకు బాల్యం నుంచి ఆసక్తి పెరిగింది. గ్రాడ్యుయేషన్ తర్వాత ఆయన ఆయిల్ అండ్ గ్యాస్ ఇండస్ట్రీలో పనిచేశారు. ఆ తర్వాత మెడికల్ రంగంలోనూ చేశారు. 2003లో నాసా స్పేస్ ప్రోగ్రామ్‌కు చెందిన యునైటెడ్ స్పేస్ అలియన్స్ లో ఆయన చేరారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, రోబోటిక్స్ ఇంజినీర్, స్పేస్‌క్రాఫ్ట్ ఆపరేటర్‌గా నాసాలో అమిత్ క్షత్రియా చేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చెందిన రోబోటిక్ అసెంబ్లింగ్‌లో కీలక పాత్ర పోషించారు. 2014 నుంచి 2017 వరకు స్పేస్ స్టేషన్ ఫ్లయిట్ డైరెక్టర్‌గా చేశారు. 2017 నుంచి 2021 వరకు ఐఎస్ఎస్ వెహికల్ ఆఫీస్‌లో డిప్యూటీ, తాత్కాలిక మేనేజర్‌గా చేశారు. అక్కడ ఇంజినీరింగ్, లాజిస్టిక్స్, హార్డ్‌వేర్ ప్రోగ్రామ్‌లు చూసుకునేవారు. 2021లో నాసా ప్రధాన కార్యాలయంలో ఎక్స్‌ప్లోరేషన్ సిస్టమ్స్ డెవలప్మెంట్ మిషన్ డైరెక్టరేట్‌కు అసిస్టెంట్ డిప్యూటీ అసోసియేట్ అడ్మినిస్ట్రేటర్ గా నియమితుడయ్యారు. ఆర్టెమిస్1 మిషన్ సమయంలో చంద్రుడి వద్దకు వెళ్లేందుకు వ్యోమగాములకు అవసరమైన స్పేస్‌క్రాఫ్ట్‌ను ఆయన డిజైన్ చేశారు. నాసా చేపట్టిన మూన్, మార్స్ ప్రోగ్రామ్‌లకు డిప్యూటీ అసోసియేట్ అడ్మినిస్ట్రేటర్‌గా చేశారు. గత ఏడాది సెప్టెంబర్‌లో నాసా అసోసియేట్ అడ్మినిస్ట్రేటర్‌గా అమిత్ క్షత్రియాను ప్రకటించారు. ఆయనకు నాసా ఔట్‌స్టాండింగ్ లీడర్‌షిప్ మెడల్‌ను అందజేశారు.

# ట్రెక్కింగ్‌కు వెళ్లి మిస్సింగ్.. 4 రోజుల తర్వాత శవమై తేలిన బాలిక..



**బెంగళూరు, ఏప్రిల్ 11:** కర్ణాటకలోని చంద్రద్రోణ హిల్స్‌లో ట్రెక్కింగ్‌కు వెళ్లి మిస్ అయిన కేరళ బాలిక శ్రీనంద శవమై కనిపించింది. మాణిక్యధార వ్యూపాయింట్ దగ్గర 1500 అడుగుల కింద శ్రీనంద శవాన్ని అధికారులు గుర్తించారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. కేరళలోని పాలక్కాడ్‌కు చెందిన 14 ఏళ్ల శ్రీనంద పదవ తరగతి చదువుతోంది. నాలుగు రోజుల క్రితం 40 మంది కుటుంబసభ్యులతో కలిసి కర్ణాటక ట్రిప్‌కు వచ్చింది. మొదట అందరూ కలిసి హంపీ వెళ్లారు. అక్కడినుంచి ఏప్రిల్ 7వ తేదీన చిక్కమంగళూరు వచ్చారు. మధ్యాహ్నం చంద్రద్రోణ హిల్స్‌లో ట్రెక్కింగ్‌కు వెళ్లారు. ఆరు గంటల సమయంలో చీకటి పడ్డ తర్వాత శ్రీనంద కనిపించకుండా పోయింది. కుటుంబసభ్యులు ఎంత వెతికినా లాభం లేకుండాపోయింది. కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రీనందను చివరగా మాణిక్యధార ప్రాంతంలో చూశామని చెప్పారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శ్రీనంద మిస్సింగ్ దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. బాలిక తల్లిదండ్రులు.. 'మా కూతుర్ని ఎవరో కిడ్నాప్ చేసి ఉంటారు'అని అనుమానం వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై కర్ణాటక హోం మంత్రి జీ పరమేశ్వర మాట్లాడుతూ.. 'బాలిక కిడ్నాప్ అయిందని కొంతమంది.. ఆమె ఎవరి వెంటో వెళ్లిందని మరికొంతమంది అంటున్నారు. ఆమె ఎక్కడుందో తెలిస్తే కానీ, ఏం జరిగిందో తెలియదు' అని అన్నారు. అధికారులు సెర్చ్ ఆపరేషన్స్ వేగవంతం చేశారు. థర్మల్ కెమెరాలు, డ్రోన్ల సాయంతో బాలిక కోసం అన్వేషించారు. నాలుగు రోజుల తర్వాత విషాదం వెలుగు చూసింది. మాణిక్యధార వ్యూపాయింట్ దగ్గర 1500 అడుగుల కింద శ్రీనంద శవం కనిపించింది. పోలీసులు శవాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

# రోడ్డుకు ఇరువైపుల కూర్చొని.. విద్యార్థులు పరీక్షలు..



**బిహార్ :** బిహార్‌లో జరిగే ఏ పరీక్షలైనా ఏదో ఒక కాంట్రవర్సీతో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. ఆ మధ్య విమానాశ్రయ రన్‌వే పై విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా తీసిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా బిహార్‌లోని సివాన్ జిల్లాలో విద్యార్థులు తరగతి గదిలో కాకుండా ఎండలో, రోడ్డు పక్కన కూర్చుని పరీక్షలు రాస్తున్న దృశ్యాలు చూసి నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా పరీక్షలు అంటే ప్రశాంతమైన వాతావరణంలో, గదుల్లో జరగాలి. కానీ, సివాన్ జిల్లాలో మాత్రం సీన్ రివర్స్ అయ్యింది. ఒక ప్రైవేట్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్.. విద్యార్థులకు ఇటీవల పరీక్షలు నిర్వహించింది. కాకపోతే, అక్కడ విద్యార్థులకు సరిపడ వసతులు, కుర్చీలు లేకపోవడంతో తరగతి గదిలో కాకుండా రోడ్డుకు ఇరువైపులా కూర్చొని ఎగ్జామ్స్ రాయాల్సి వచ్చింది. కొంతమంది విద్యార్థులు నిల్చొని పరీక్షలు రాశారు. పక్కనే వాహనాల రద్దీ, జనం రాకపోకలు సాగుతున్నా.. ఆ గోల మధ్యే విద్యార్థులు తలలు వంచుకుని పరీక్షలు రాశారు. దీనికి సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు రక రకాలుగా స్పందిస్న?న్నారు. 'బిహార్‌లో అక్షరాస్యత తక్కువగా ఉండటానికి ఇలాంటి దుస్థితులే కారణం' అని ఒక నెటిజన్ కామెంట్ చేయగా, 'ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వసతులు లేకపోవడం వల్లే.. ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు డిమాండ్ చేశారు.

# బంధువు అత్యాచారం.. విషం తాగి బాలిక మృతి



**ముంబై:** బంధువైన వ్యక్తి ఒక బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. మనస్థాపం చెందిన ఆమె విషం తాగింది. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. ఈ నేపథ్యంలో బాలిక బంధువును పోలీసులు అరెస్ట్ చేశారు. మహారాష్ట్రలోని బీడ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఏప్రిల్ 5న 16 ఏళ్ల బాలిక గ్రామంలోని పశుశాల నుంచి ఇంటికి తిరిగి వెళ్తున్నది. తండ్రి కుటుంబానికి చెందిన బంధువైన వ్యక్తి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. కాగా, ఆ బాలిక తీవ్ర మనస్థాపం చెందింది. ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత విషం తాగింది. కుటుంబ సభ్యులు ఆ బాలికను ఛత్రపతి సంభాజీనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మరణించింది.


మరోవైపు బాలిక కుటుంబం ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడైన బంధువును అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న అతడి సహచరుడ్ని కూడా అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# కాల్పుల విరమణ తర్వాత హార్ముజ్ దాటిన భారత తొలి ఎల్పీజీ ట్యాంకర్ జగ్ విక్రమ్



**అమెరికా:** అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత హార్ముజ్ జలసంధి ని దాటిన భారత తొలి ఎల్పీజీ ట్యాంకర్ జగ్ విక్రమ్ నిలిచింది. ఎల్పీజీ ట్యాంకర్ జగ్ విక్రమ్ గల్ఫ్ నుంచి భారీ ఎల్పీజీ లోడ్‌తో భారత్‌కు బయల్దేరింది. సురక్షితంగా హార్ముజ్ జలసంధిని దాటింది. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత జలసంధిని దాటిన ఈ నౌక మధ్యాహ్నానికి గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లోకి ప్రవేశించింది. ఈ గ్యాస్ ట్యాంకర్ 20 వేల టన్నుల ఎల్పీజీని తీసుకురానుంది. జలసంధిని దాటడానికి అనుమతి కోసం జగ్ విక్రమ్ వారం రోజులకుపైగా గల్ఫ్ జలాల్లో ఎదురుచూసినట్లు షిప్పింగ్ డేటా నివేదికలు వెల్లడించాయి. ఈ ట్యాంకర్ ముంబైలోని గ్రేట్ ఈస్టర్న్ షిప్పింగ్ కంపెనీ యాజమాన్యానికి చెందినదిగా తెలుస్తున్నది. మరో 15 భారత రిజిస్టర్డ్ నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోనే ఉన్నాయని, త్వరలో అవి కూడా ఇదే మార్గంగుండా భారత్‌కు చేరుకునే అవకాశం ఉందని నివేదికలు పేర్కొన్నాయి. ఆ 15 నౌకల్లో ఒకటి ఎల్పీజీ గ్యాస్ ట్యాంకర్, నాలుగు ముడి చమురు ట్యాంకర్లు, ఒక ఎల్ఎన్‌జీ ట్యాంకర్, ఒక రసాయన ఉత్పత్తుల ట్యాంకర్, మూడు కంటైనర్ నౌకలు, రెండు బల్క్ క్యారియర్లు,

# మంత్రికి తప్పిన ముప్పు.. వాహనాల పార్కింగ్ స్థలంలో హెలికాప్టర్ ల్యాండ్



**ముంబై:** ఒక మంత్రికి ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణించిన హెలికాప్టర్ నిర్దేశించిన హెలిప్యాడ్‌ను దాటి వెళ్లింది. సమీపంలోని వాహనాల పార్కింగ్ స్థలంలో అది ల్యాండ్ అయ్యింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహారాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ఛగన్ భుజ్‌బల్ శనివారం పూణే జిల్లాలో పర్యటించారు. ఖాన్వాడి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనేందుకు హెలికాప్టర్‌లో చేరుకున్నారు. కాగా, మంత్రి ఛగన్ భుజ్‌బల్ ప్రయాణించిన హెలికాప్టర్ హెలిప్యాడ్‌ను దాటి వెళ్లింది. హెలికాప్టర్ రోటర్ల వల్ల గాలిలోకి దుమ్ము ఎగజిమ్మింది. దీంతో పైలట్‌కు ఏమీ కనిపించకపోవడంతో ల్యాండింగ్ ప్రదేశాన్ని దాటించాడు. గోడ అవతల ఖాళీగా ఉన్న వాహనాల పార్కింగ్ స్థలంలో ఆ హెలికాప్టర్‌ను ల్యాండ్ చేశాడు. అయితే ఈ సంఘటన వల్ల ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరుగలేదు. మరోవైపు పోలీస్ అధికారులు వెంటనే ఆ హెలికాప్టర్ వద్దకు చేరుకున్నారు. తప్పుగా ల్యాండింగ్ చేసిన విషయాన్ని పైలట్‌కు తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఆ హెలికాప్టర్‌ను నిర్దేశిత హెలిప్యాడ్‌కు తరలించి ల్యాండ్ చేశారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567